## స్థానిక ఎన్నికల నేపథ్యంలో
# ఆలూరుపాడులో పల్లెనిద్ర

**వత్సవాయి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భాగంగా మండలంలోని ఆలూరుపాడు గ్రామంలో జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు, స్థానిక ఎస్సై ఉమామహేశ్వర ఆధ్వర్యంలో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఎలాంటి



శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమస్యాత్మకమైన ఈ గ్రామంలో పోలీసు వ్యవస్థ పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తులంతా పోలీస్ వారికి సహకరించి ఎలాంటి శాంతి పద్ధతుల సమస్యలు తలెత్తకుండా సహకరించాలని కోరారు. ఇదేవిధంగా గ్రామస్తులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మహిళలపై మైనర్లపై ఎలాంటి దాడులకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో మాదకద్రవ్యాలు, గంజాయి వంటివి ఏదైనా సమాచారం ఉంటే తెలియజేయాలని కోరారు.

## దోమల నియంత్రణ కోసం నిరంతరం యాంటీ లార్వా ఆపరేషన్లు : బయాలజిస్ట్ సూర్యకుమార్

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** నగరంలో దోమల నియంత్రణ కోసం నిరంతరం యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని బయాలజిస్ట్ సూర్యకుమార్ తెలిపారు. మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో విస్తృతంగా ఈ చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగా మంగళవారం ఉదయం సత్యన్నారాయణపురం మధ్యకట్ట ప్రాంతంలో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను బోట్ల సహాయంతో తొలగించడంతో పాటు,కాలువ గట్లపై యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. దోమల



వృద్ధికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన మందులను పిచికారి చేశారు. ఫాగింగ్,యంయల్ ఆయిల్ స్ప్రేయింగ్,కాలువల్లో పూడికలు తొలగించడం వంటి చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. బందరు,ఏలూరు,బుడమేరు కాలువ తదితర ప్రాంతాల్లో తేలియాడే వ్యర్థాలు,ప్లాస్టిక్ వ్యర్థాలు,గుర్రపు డెక్కలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజలు తమ ఇళ్ళు,పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ ఉంచకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల నివారణలో నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మలేరియా విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్ సీజన్2 ప్రారంభం

**అమరావతి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** భారత సాఫ్ట్‌బాల్ క్రికెట్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్ రెండో సీజన్ అట్టహాసంగా ప్రారంభమైంది. తొలి సీజన్ కంటే 3 రెట్లు విస్తృతితో 32 జట్లు, 127 మ్యాచ్‌లతో షెడ్యూల్ ప్రకటించారు. క్రికెట్ దిగ్గజాలు హర్భజన్ సింగ్, సురేష్ రైనా బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారని, చిన్న పట్టణాల నుంచి ఆటగాళ్ల వచ్చారని ఇది సీజన్2 ప్రత్యేకత అని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. గంగాధర్ రాజు తెలిపారు.



హర్భజన్ సింగ్ మాట్లాడుతూ లీగ్ పెద్దదైన కొద్దీ యువ ఆటగాళ్లకు గుర్తింపు పెరుగుతుందన్నారు. సోనీ స్పోర్ట్స్ ఏవీపీ కౌశిక్ కల్లూరి మాట్లాడుతూ అట్టడుగు స్థాయి ఆటగాళ్లకు పెద్ద వేదిక కల్పిస్తున్నామని, మైఆసియా ప్రతినిధి నూరుల్ అమీన్ మాట్లాడుతూ ఇది దీర్ఘకాలిక పెట్టుబడి అన్నారు. సోనీ స్పోర్ట్స్ ప్రసార భాగస్వామిగా, 1500+ స్క్రీన్లలో స్క్రీనాక్స్ స్క్రీనింగ్ భాగస్వామిగా, మైఆసియా వ్యూహాత్మక భాగస్వామిగా వ్యవహరిస్తున్నాయి. కార్యక్రమంలో చైర్మన్ బిహెచ్ అనిల్ కుమార్, వైస్ చైర్మన్ సంజీవ్ సింగ్ పాల్గొన్నారు.

## వాహ్ వా... స్వర్ణోత్సవ వాక్

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు8, ప్రభాతవార్త:** ఏఎన్‌యు 50ఏళ్ళ స్వర్ణోత్సవాల సందర్భంగా మంగళవారం నిర్వహించిన 5కె వాక్,రన్ వావ్ అనిపించింది. సాయంత్రం 4గం.లకు సింథటిక్ ట్రాక్ వద్ద వీసి ఆచార్య కె.గంగాధరరావుతో పాటు పొన్నూరు ఎంఎల్ఏ డి.నరేంద్రకుమార్ జెండావూపి 5కె వాక్, రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంతదూరం రన్ చేశారు. వర్సిటీ ప్రత్యేకంగా రూపొందించిన టీషర్ట్‌లు ధరించి విద్యార్థులు ఉద్యోగులు, అధ్యాపకులు వాక్‌లో భాగంగా వర్సిటీ సింథటిక్ ట్రాక్ నుంచి మెయిన్ క్యాంటీన్, వీసి పరిపాలనా భవనం, అబ్దుల్ కలాం విగ్రహం, బాలికల వసతిగృహాల మీదుగా ఎన్‌హెచ్19 సర్వీస్ రోడ్డు నుంచి కంతేరు అండర్ బ్రిడ్జి వరకు అక్కడి నుంచి రెయిన్ ట్రీ పార్కు మీదుగా ఆనందజ్యోతి, మెయిన్ గేట్ నుంచి వర్సిటీలోని సింథటిక్ ట్రాక్ వరకు 5కె వాక్, రన్ జరిగింది. మధ్య మధ్యలో



విద్యార్థులకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అధికారులను అభినందించారు. 50ఏళ్ళ స్వర్ణోత్సవాలు చరిత్రలో నిలిచేలా నిర్వహించడం అభినందనీయం అన్నారు. వీసి గంగాధరరావు విద్యార్థుల ఉత్సాహాన్ని కొనసాగించేలా ఉత్తేజభరిత సందేశం ఇచ్చారు. ముఖ్యంగా ప్రతీ ఒక్కరు సొంత కుటుంబం మాదిరిగా ఈ 5కె వాక్‌లో కలిసి అడుగులు వేశారు. దీంతో ఐఖ్యతను ఏఎన్‌యు చాటిందని పేర్కొన్నారు. వాక్, రన్‌లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి టీషర్ట్‌లు అందజేశారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య రామినేని శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్, ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్, ఆచార్య సి.హెచ్.లింగరాజు, ఆచార్య తేజోమూర్తి, ఆచార్య నిరుపమ, సిడిఇ డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు, పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎం.సుబ్బారావు, రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్ ఆచార్య సుధాకర్, పాలకమండలి సభ్యులు ఆచార్య ఎస్.మురళీమోహన్, ఆచార్య ఎం.త్రిమూర్తిరావు, సిడిసి డీన్ రవికుమార్, ఓఎస్‌డి రవికుమార్, యూజి పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దివ్య తేజోమూర్తి, కాంట్రాక్ట్, అతిథి అధ్యాపకులు, వికాస అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి జె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు డి.విజయ్‌ప్రకాష్, వికాస మాజీ కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, దినసరి, కాంట్రాక్ట్ ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమెజాన్ ఇండియా విక్రేతల సంఖ్య 20 లక్షలకు

**అమరావతి,సెప్టెంబరు8, ప్రభాతవార్త:** అమెజాన్ ఇండియాలో విక్రేతల సంఖ్య 20 లక్షల మైలురాయిని దాటింది. గత మూడేళ్లలో ఇదే అత్యంత బలమైన వార్షిక వృద్ధిగా అమెజాన్ పేర్కొంది. ఈ ఏడాది 3 లక్షలకు పైగా కొత్త విక్రేతలు చేరారు. రూ.1,000 లోపు ఉత్పత్తులపై సున్నా రెఫరల్ ఫీజులు, ఏఐ ఆధారిత సెల్లర్ టూల్స్ అందుబాటులోకి రావడం వృద్ధికి దోహదపడింది. సెల్లర్ అసిస్టెంట్ వినియోగం ఏడాదిలో 7.5 రెట్లు పెరగగా, ఏఐ ఆధారిత ప్రకటనల టూల్స్ వినియోగం 77 శాతం పెరిగింది. పండుగ సీజన్ నేపథ్యంలో 20కి పైగా నగరాల్లో సెల్లర్ కనెక్ట్స్, యాడ్స్ హైవ్ వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నట్లు అమెజాన్ తెలిపింది.

# విజయవాడ వార్త

## నాయకత్వానికి కొత్త దిశ చూపిన టీడీపీ కాన్క్లేవ్

గుంటూరు, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన "టీడీపీ లీడర్‌షిప్ ట్రెనింగ్ కాన్క్లేవ్" నాయకత్వానికి కొత్త దిశ చూపించిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ..గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడం వంటి అంశాల్లో ఈ కాన్క్లేవ్ ఎంతో దోహదపడిందన్నారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలు, మహిళా సాధికారత, ప్రజా గ్రీవెన్స్ నిర్వహణ, ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమాల అనుభవాలను ఇతర నాయకులతో పంచుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వమే తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు.

## టిడి జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్క వేదిక

**వత్సవాయి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** ఇంటింటికి తెలుగుదేశంలో భాగంగా గంగవల్లి, పోచవరం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు టిడి జనార్ధన్ పర్యటించారు. ఈ సందర్భంలో ప్రజల నుండి వచ్చిన 183 సమస్యలను పరిష్కార నిమిత్తం అధికారులతో ప్రజావేదిక నిర్వహించి ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులన్నిటిని అధికారులకు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమస్యలను 15 రోజుల లోపల పరిష్కరించే విధంగా ప్రతి సమస్యను శాఖల వారీగా అధికారులకు తెలియజేస్తూ ప్రజా వేదిక నిర్వహించడం అయినది. పోచవరం పంచాయతీ పరిధిలో ఇంటి స్థలాలు 57 మంది, ఇల్లు అడిగినవారు 52 మంది, ఇంటి బిల్లుల సమస్య 9మంది, పెన్షన్ అడిగినవారు 20 మంది, తల్లికి వందనం రానివారు ఒక్కరు, రేషన్ కార్డు లేనివారు ఐదుగురు, గ్యాస్ బిల్లు పడలేదని ఐదుగురు, సిసి రోడ్డు డ్రైన్లు, రెవెన్యూ సమస్యలపై 12 మంది, అన్నదాత సుఖీభవ ఒకరు, వాహన మిత్ర ఒకరు,హెల్త్ సమస్యలపై ఆరుగురు, విద్యాసాయం కోరిన వారు నలుగురు, నిరుద్యోగ సమస్యపై ముగ్గురు, మొత్తం 183 మంది ఇంటింటికి తెలుగుదేశంలో భాగంగా తమ సమస్యలను విన్నవించుకోగా సమస్యలన్నిటిని అధికారులకు మంగళవారం తెలియజేయడం జరిగింది. అధికారులు ఈ సమస్యల అన్నిటిని నమోదు చేసుకొని 15 రోజుల లోపల పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం అయినది. రాష్ట్రంలోనే తొలిసారిగా ఇంటింటికి తెలుగుదేశంలో వచ్చిన సమస్యలను పరిష్కార నిమిత్తం ప్రజా వేదిక నిర్వహించటమైనది. కార్యక్రమంలో తాసిల్దార్




వెంకటేశ్వరరావు, ఎండిఓ రాజు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కట్టా వెంకట నరసింహారావు, పోచవరం గంగవల్లి గ్రామాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం టిడి జనార్ధన్ తన స్వగ్రామమైన లింగాల గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శుభ్రమైన త్రాగునీటిని సరఫరా చేసేటట్లు చర్యలు తీసుకోవాలి : చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** క్రమం తప్పకుండా ప్రతి రోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించి ప్రజలకు శుభ్రమైన త్రాగునీటిని ఆత్రమే సరఫరా చేసేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,డిప్యూటీ ఇంజనీర్లు క్రమం తప్పకుండా నిర్ణీత సమయాల్లో వాటర్ ట్యాంకులు కడగటం తదితర చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో నిరంతరాయంగా డీ సిల్టింగ్ పనులు



ఇంచార్జి పి.సత్యకుమారి పేర్కొన్నారు. ఎమినిటీ సెక్రటరీలు,అసిస్టెంట్ ఇంజనీర్లు,ప్రతి రోజు తమ తమ వార్డుల్లో తమ తమ సెక్రటేరియట్ పరిధిల్లో నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించి శుభ్రమైన త్రాగునీరు అందుతుందా లేదా అని నిర్ధారించుకోవాలన్నారు. ఎక్కడైనా త్రాగునీరు,కలుషితం అవుతుందన్న సందేహం ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి,ఆ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించి కేవలం శుభ్రమైన త్రాగునీరే ప్రజలకు అందేటట్లు ఎప్పటికప్పుడు చేస్తూనే ఉండాలని, కాలువల ప్రవాహంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవికాలం దృష్ట్యా తమ పరిధిలో వారు తీసుకుంటున్న చర్యలపై ఒక ప్రణాళికను సిద్ధం చేసి త్రాగునీటిలో ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా చేయడానికి ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేశారు వంటి విషయాలపై నివేదికను సమర్పించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.

## న్యూ జీజీహెచ్ ఫిజియోథెరపీ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవం..

**-అన్ని విభాగాలలో ఫిజియోథెరపీ వైద్యం తప్పనిసరి...**

**-ఫిజియోథెరపీలో కొత్త సాంకేతికత ద్వారా మెరుగైన వైద్యం.**

**గుంటూరు, ప్రభాతవార్త ప్రతినిధిఅన్ని :** విభాగాల్లోనూ ఫిజియోథెరపీ వైద్యం తప్పనిసరి మారిందని విజయవాడ న్యూ గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ ఫిజియోథెరపీ విభాగం ఇంచార్జ్ డాక్టర్ కిరణ్ స్పష్టం చేశారు. న్యూ జిజిహెచ్ ఫిజియోథెరపీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఫిజియోథెరపీ విభాగం నుంచి 100 మొక్కలను వైద్యశాలకు అందజేశారు.




ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ ఆర్థో, న్యూరో, కార్డియో, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్ వంటి విభాగాల్లో ఫిజియోథెరపీ వైద్యం తప్పనిసరిగా మారిందన్నారు. ఫిజియోథెరపీ హెచ్ఓడి డాక్టర్ అనుపమ ఇంటర్న్‌షిప్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫిజియోథెరపీలో వచ్చిన కొత్త సాంకేతికతను ఉపయోగించుకొని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ ఎమ్ఓ డా.పద్మావతి, డిసి ఎస్ఆర్ఎమ్ఓ డా.ఝాన్సీ, జాయింట్ డైరెక్టర్ అప్పారావు, ఏడి వెంకటేశ్వర్లు, ఆర్థో విభాగ హెచ్ఓడి డా.శ్యామ్, ఆసుపత్రిలోని ఇతర వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరు దేశాలతో ఎగుమతి ఒప్పందాలు ఖరారు

**విజయవాడ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** నోవోటెల్ హోటల్‌లో సెప్టెంబర్ 7, 8 తేదీల్లో జరిగిన ఎపి రివర్స్ బయ్యర్ సెల్లర్ మీట్ (ఆర్‌బిఎస్ఎం) 2026లో 34 మంది అంతర్జాతీయ కొనుగోలుదారులు, 200+ఎపి ఎస్ఎంఈలు పాల్గొన్నాయని, బుర్కినా ఫాసో, కామెరూన్, కోట్ డి ఐవోర్, ఘనా, శ్రీలంక, జింబాబ్వే దేశాలతో వ్యవసాయఆహార ఉత్పత్తులు, వ్యవసాయ యంత్రాలు, వస్త్రాలు, ఆయుర్వేద ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, పేపర్ రంగాల్లో పలు ఎంఓయులు కుదిరాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎంఎస్ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిఇఓ విశ్వ మనోహరన్, ఇండియా ఎస్ఎంఇ ఫోరమ్ అధ్యక్షుడు వినోద్ కుమార్, ఏపీ స్టేట్ ఇండియా ఎస్ఎంఇ ఫోరమ్ డైరెక్టర్ షీలా శ్రీనివాస్, ఎపిఎంఎస్ఎంఇడిసి అసిస్టెంట్ డైరెక్టర్ బి . కళింగ వర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంఎస్ఎంఇ ఉత్పత్తుల నాణ్యతకు అండగా ఉంటుందన్నారు. ఎపి ప్రభుత్వం, వరల్డ్ బ్యాంక్ ర్యాంప్ కార్యక్రమం, ఇండియా ఎస్ఎంఇ ఫోరమ్ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి.

## అమెజాన్ భారత్‌లో క్రియేటర్ కనెక్షన్స్ ప్రారంభం

**విజయవాడ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** బ్రాండ్ క్యాంపెయిన్లతో అర్హత కలిగిన క్రియేటర్లను నేరుగా అనుసంధానించేందుకు అమెజాన్ భారత్‌లో "క్రియేటర్ కనెక్షన్స్" కార్యక్రమాన్ని ప్రారంభించింది. అమెజాన్‌కు చెందిన 1.65 లక్షలకు పైగా క్రియేటర్లకు దశలవారీగా ఈ అవకాశం అందుబాటులోకి రానుంది. క్రియేటర్ల ప్రొఫైల్, ప్రేక్షకులు, కంటెంట్ ఆధారంగా సంబంధిత బ్రాండ్ క్యాంపెయిన్లను సిఫారసు చేసి, అర్హత కలిగిన క్లిక్స్, కన్వర్షన్ల ద్వారా ఆదాయం పొందే అవకాశం కల్పిస్తుంది. అమెజాన్ ప్రకారం ఈ ఏడాది క్రియేటర్ ఆధారిత ఆవిష్కరణ ద్వారా అమెజాన్ .ఇన్ లో 6 కోట్లకు పైగా ఉత్పత్తుల విక్రయాలకు తోడ్పాటు లభించింది.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల రాష్ట్రవ్యాప్త పోరాటం

**పెనమలూరు సెప్టెంబరు8,ప్రభాతవార్త :** కాంట్రాక్ట్ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల సాధనకోసం మంగళవారం ఆసుపత్రి ఆవరణలో రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్‌మాస్క్‌లతో ఆందోళన చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన




కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం,100%గ్రాస్‌జీతం అమలు చేయడంతోపాటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ నాన్‌ఫైనాన్షియల్ సమస్యలను పరిష్కరించాలని జేఏసీ ప్రధానంగా డిమాండ్ చేస్తుందని తెలిపారు.రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ సమక్షంలో జేఏసీ ప్రతినిధులతో మూడు దఫాలుగా చర్చలు నిర్వహించగా ముఖ్యమంత్రిస్థాయిలో నిర్ణయం తీసుకోవలసి ఉందని 30రోజులు ప్రభుత్వం గడువు కోరినట్లు జేఏసీ ప్రతినిధులు వెల్లడించారు.రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్,హెల్త్‌ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఐఏఎస్ వీరపాండ్యన్,హెల్త్ కమీషనరు చక్రధర్,డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్ పద్మావతి లకు జేఏసీ కృతజ్ఞతలు తెలిపారు.

## 11న వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో మెగా ఉద్యోగ మేళా

**ఎ కొండూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులోని శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 11న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రంగ నాగేంద్రబాబు తెలిపారు. 1448 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని 10వ తరగతి ఇంటర్ ఐటిఐ డిప్లమో డిగ్రీ బిటెక్ తదితర విద్యార్హతలు కలిగిన యువత అర్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ.12వేల నుండి రూ.35వేల వరకు వేతనం ప్రోత్సాహకాలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ నెల 11న ఉదయం 9ఉదయం గంటలకు శ్రీ వాహిని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆఫ్ టెక్నాలజీ తిరువూరులో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తారు. ఈ ఉద్యోగ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్ యాక్సిస్ బ్యాంక్ ఐసిఐసిఐ బ్యాంక్‌తో పాటు పలు ప్రముఖ బహుళ జాతి మరియు ప్రయివేటు సంస్థలు పాల్గొని వివిధ విభాగాల్లో అభ్యర్థులను ఎంపి చేస్తారని విద్యార్థత ధృశపత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్‌కార్డు, పాన్ కార్డుతో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.రంగ నాగేంద్ర బాబు మార్గదర్శకత్వంలో శిక్షణ ఉద్యోగ నియామకాల విభాగం సమన్వయంతో నిర్వహిస్తారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని గోల్డెన్ ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకోవడానికి 8331890681, 8328252829, 8712495530 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఐసీఐసీఐ లైఫ్ పార్ట్నర్ స్టాక్ 2.0ను ఆవిష్కరణ

**విజయవాడ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** పార్ట్నర్ స్టాక్‌కు లివా ఏఐ చాట్‌బాట్ ద్వారా ప్రొడక్ట్ ఫీచర్లు, కొటేషన్లను యాక్సెస్ చేసుకునే అవకాశం జోడించి ఐసీఐసీఐ లైఫ్ పార్ట్నర్ స్టాక్ 2.0ను ఆవిష్కరించామని, ఏఐ ఆధారిత టూల్స్, భాగస్వాములుసిస్టమ్స్ మధ్య విస్తృత అనుసంధానతతో పాటు సేల్స్, ఆన్‌బోర్డింగ్, కస్టమర్ సర్వీసింగ్‌లో డిజిటల్ సామర్థ్యాలను ఇందులో పొందుపర్చినట్లు ఐసిఐసిఐ ప్రతినిధులు తెలిపారు. ఈకోట్ యాప్ కస్టమర్ సెగ్మెంట్, జీవిత దశ ఆధారంగా తగిన ప్రొడక్టులను సిఫార్సు చేయడంతో పాటు వ్యక్తిగతీకరించిన కొటేషన్లను రూపొందించేందుకు అడ్వైజర్లకు సహాయపడుతుందన్నారు.

## వీరో డీజిల్ వాహనాల ఆవిష్కారం

**విజయవాడ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** 3.5 టన్నుల లోపు లిదిజు విభాగంలో అగ్రగామి మహీంద్రా అండ్ మహీంద్రా కొత్త వీరో 1.1 డబుల్ ఎక్సెల్ సిఎన్జీతో పాటు అప్‌గ్రేడ్ చేసిన వీరో డీజిల్ వాహనాలను ఆవిష్కరించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. 1.1 టన్ను పేలోడ్, 2900 కార్గో డెక్, 1.5 లీటర్ ఇంజిన్ 48.5 జూ శక్తి, 98 ఢ్ టార్క్, ఎఆర్ఏఐ ధ్రువీకరించిన 21.4 మైలేజీ, 450+ రేంజ్. ఎఫ్ఎంసిజి పండ్లుకూరగాయలు, ఈకామర్స్, పార్శిల్, కొరియర్‌కు అనువైనదన్నారు. 26.03 సెం.మీ టచ్‌స్క్రీన్, ఆండ్రాయిడ్ ఆటో, క్రూయిజ్ కంట్రోల్, ఎయిర్‌బ్యాగులు, రివర్స్ పార్కింగ్ కెమెరా, పవర్ విండోల వంటి ఫీచర్లతో సెప్టెంబర్ 8 నుంచి, సిఎన్జి 20 నుంచి అందుబాటులోకి వస్తాయన్నారు.

## సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**విజయవాడ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** నెల్లూరు నగర పాలక సంస్థలో మేయర్ పదవి దుర్వినియోగానికి గురైందని మాజీ మేయర్, ప్రస్తుత కార్పొరేటర్ స్రావంతి జయవర్ధన్ ఆరోపించారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ మేయర్ హోదాలో లేని వ్యక్తి మేయర్‌గా చలామణి అవుతూ విదేశీ పర్యటనకు వెళ్లడం తీవ్రమైన అంశమని, ఈ వ్యవహారంపై నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్, కోవూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఐదు రోజులు



గడిచినా కనీస విచారణ కూడా ప్రారంభం కాలేదని స్రావంతి జయవర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. 45 ఏళ్ల తర్వాత తమ సామాజిక వర్గానికి దక్కిన మేయర్ పదవి నుంచి తనను తప్పించేందుకు మానసిక వేధింపులు, అవమానాలకు గురిచేసి బలవంతంగా రాజీనామా చేయించారని ఆరోపించారు.

## భక్తిశ్రద్ధలతో దేవదేవునికి పుష్పయాగం

**పొన్నూరు, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** గోవిందా....గోవిందా....ఏడు కొండల వాడా.... వెంకటరమణ...గోవిందా...అనాథరక్షకా...గోవిందా...గోవిందా అనే భక్తుల నామస్మరణతో పట్టణంలోని శ్రీ స్వర్ణ వెంకటేశ్వరస్వామివారి దేవాలయం మార్మోగిపోయింది. శ్రీ స్వర్ణ వెంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి పుష్పయాగం నిర్వహించారు. స్వామివారి అలంకరణ భక్తులకు కనువిందు చేసింది. అలంకరణను తనివితీర తిలకించిన భక్తులు తన్మయత్వాన్ని పొందారు. వివిధ రకాల పుష్పాలను తీసుకొచ్చి స్వామివారికి విశేషంగా అలకరించారు. ఈ సందర్భగా అర్చకస్వామి రొంపిచర్ల రాజా కృష్ణమాచార్యులు మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది, భక్తుల ద్వారా తెలియకుండా జరిగే పొరపాట్లు, తప్పుల వల్ల కలిగే దోషాలను నివారించడానికి ఈ యాగం నిర్వహిస్తారని చెప్పారు.

# మెగా డీఎస్సీ అభ్యర్థులపై గొడ్డలి పర్వం

**మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**మెగా డీఎస్సీ అభ్యంర్థులపై వైసీపీ ఖిగొడ్డలిఖి పర్వం ఇంకా ఆగడం లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళ ్వారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అనేది శవ రాజకీయాల పునాదులపై పుట్టిన నీచ సంస్కృతి గల పార్టీ అని విమర్శించారు. కన్న తండ్రి మరణిస్తే ఏ కొడుకైనా శోకసంద్రంలో మునిగిపోతాడని, జగన్ మాత్రం తాను సీఎం కావాలనే యావతో సంతకాల సేకరణలో బిజీగా గడిపిన స్వార్థపరుడని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు కోడికత్తి డ్రామాలు ఆడి, సొంత బాబాయ్‌ని గొడ్డలితో చంపించి నారాసుర రక్తచరిత్ర అంటూ సానుభూతి పొంది గద్దెనెక్కిన చరిత్ర జగన్‌ది కాదా అని నిలదీశారు. బాబాయ్‌కి గొడ్డలిపోటు, కన్న తల్లికి, తోడబుట్టిన చెల్లికి వెన్నుపోటు పొడిచిన వ్యక్తికి రాష్ట్రాన్ని పాలించే నైతిక అర్హత లేదన్నారు. ఖిఒక్క అవకాశంఖిఅంటూ అధికారంలోకి వచ్చి 150కి పైగా ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయకుండా ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను నట్టేట ముంచారని మండిప ్డ్డారు. యువతను గంజాయి, డ్రగ్స్ మత్తులోకి నెట్టి అన్నపూర్ణ లాంటి ం ్రాష్ట్రాన్ని నాశనం చేశారని, నాసిరకం కల్తీ మద్యంతో ఏకంగా 30 వేల మందికి పైగా ప్రాణాలు బలిగొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గురువులను మద్యం షాపుల వద్ద కాపలా పెట్టి అవమానించిన వైసీపీ నేతలు, నేడు కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీపై నిస్సిగ్గుగా తప్పుడు ప్రచారాలు చేయడం దుర్మార్గమన ్నారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని జగన్, నియామకాలను అడ్డుకోవడానికి ఏకంగా 300 పిటిషన్లు వేయిస్తే దేశ సర్వోన్నత న్యాయ ్సస్థానాలు వాటన్నింటినీ కొట్టివేశాయని గుర్తుచేశారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వైసీపీ కుట్రలన్నింటినీ ఛేదించారని కొనియాడారు. కేవలం 148 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసిన ఘనత లోకేష్‌కే దక్కుతుందన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తితో యువత ఎంతో శ్రమించి సాధించిన కొలువులను చూసి ఓర్వలేక వైసీపీ రాక్షసానందం పొందుతోందని విమర్శించారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తుంటే చూడలేని జగన్, కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి శవాల గుట్టలపై రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ, ఉత్తరాంధ్ర కాలువ, పోలవరం సహా 36 కీలక ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, మంత్రులకు నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశిస్తూ ఖిసూపర్ సిక్స్‌ఖి పథకాలతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ఎఫ్,ఎల్‌వోసీల్లో పారదర్శకతకు పెద్దపీట

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**



**నరసరావుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ::** ముఖ్యమంత్రి సహానిధి (సీఎంఆర్ఎఫ్), ఎల్‌వోసీల ద్వారా పేద ప్రజలకు వైద్య సహాయం అందించ డంలో నరసరావుపేట ముందువరుసలో ఉందనిఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఈ పథకాల అలులో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, ఎక్కడా అవినీతికి తావులేకుండా అర్హులైన పేదలకు వైద్యస ్హాయంఅందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలపై జరుగుతున్న దుష్ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకుపి లుపునిచ ్చారు. ఉమ్మడికూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన సందర్భంగా చేపట్టిన రెండేళ్ల నమ్మకం–అభివృద్ధి–సంక్షేమం డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని మూడో వార్డులో ఎమ్మెల్యేపర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు ఘన స్వాగతంపలికారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.15 కోట్లను పేద ప్రజలకు అందించినట్లు తెలిపారు. ఎల్‌వోసీల ద్వారా సుమారు రూ.5 కోట్ల మేర సహాయం అందించామని పేర్కొన్నారు. ప్రజలకు అందాల్సిన వైద్య సహాయం విషయంలో ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగావ్యవ హరిస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, అన్న క్యాంటీన్ల నిర్వహణ వంటి పలు సంక్షేమ కార్యక్ర మాలను అమలుచేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్నకార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రజలకువివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఇటీవల నిర్వహించిన టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ప్రభుత్వ పాలన, వ్యవస్థలను మరింత మెరుగుపర్చే అంశాలపై చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారనిఅన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు దుష్ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, మాజీ వైస్ చైర్ పర్సన్ షేక్ మీరావలి, ప్రముఖ డాక్టర్ రాంప్రసాద్, 3వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ భాష, నార్ల మారుతి, బాలు, గిరిబాబు, మధు, పూర్ణ పాల్గొన్నారు.

## ఘనంగా మానవత సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**సత్తెనపల్లిటౌన్ ప్రభాతవార్త 8సెప్టెంబర్ :**మానవ సేవే మాధవ సేవని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే అన్ని మతాలు బోధించే పరమార్థమని ్మానవత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, కేంద్ర కమిటీ చైర్మన్ ఎన్. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ్మానవత్త స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. రామాయణం ధర్మాన్ని, మహాభారతం కర్తవ్యాన్ని, బైబిల్ ప్రేమను, ఖురాన్ సోదరభావాన్ని బోధిస్తున్నాయని తెలిపారు. గ్రంథాలు వేరైనా వాటి అంతరార్థం మాత్రం మానవత్వమేనని, సమాజానికి ఉపయోగపడేలా సేవ చేసేవారే నిజమైన శ్రీమంతులని చెప్పారు. అనంతరం ఎంఏఎం విద్యాసంస్థల అధినేత, సంస్థ పల్నాడు జిల్లా చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గం వివరాలుచైర్మన్: జక్కుల లక్ష్మీనారాయణ కోచైర్మన్: ఆళ్ళ చంద్రశేఖర్అడ్వైజర్ కమిటీ డైరెక్టర్: చలువాది చిన్న సత్యనారాయణ (న్యాయవాది)పట్టణ అధ్యక్షుడు: దివ్వెల శ్రీనివాసరావుప్రధాన కార్యదర్శి: కుంభా వీరాంజనేయులుకోశాధికారి (ట్రెజరర్): షేక్. అబ్దుల్ బషీర్ఆత్మీయ కమిటీ చైర్మన్: గంజి వీరాస్వామికమిటీ సభ్యులు: షేక్. ఖాదర్ వలి, టి. అంజి రెడ్డి, వలేటి కుమారిఈ కార్యక్రమంలో డిఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ దరువూరి నాగేశ్వరరావు, సంస్థ ఉమ్మడి గుంటూరు జిల్లా చైర్మన్ పావులూరి రమేష్, కేంద్ర కమిటీ డైరెక్టర్ రామానుజులు రెడ్డి, డాక్టర్ షకీలా శ్రీధర్ రెడ్డి, పోతుగంటి రామ కోటేశ్వరరావు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, పెరుమాళ్ళ లక్ష్మి శివన్నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫరా

**ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి**



**నరసరావుపేట క్రైమ్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ::** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల్లో విద్యుత్ భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి సూచించారు. భక్తితో పూజిద్దాం, భద్రతతో పండుగ జరుపుకుందామని అన్నారు. మండపాల్లో విద్యుత్ అలంకరణలు, తాత్కాలిక విద్యుత్ వినియోగం విషయంలో నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. గణేష్ మండపాలను విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలకు తగినంత దూరంలో ఏర్పాటు చేయాలని సీఎండీ సూచించారు. మండపాల పై నుంచి విద్యుత్ తీగలు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అలంకరణలకు నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు, ప్లగ్‌లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. మండపాలకు అనధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని స్పష్టం చేశారు. వర్షాల సమయంలో విద్యుత్ పరికరా లు, వైర్లు తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సిఎండి పుల్లారెడ్డి సూచించారు. తడిసిన విద్యుత్ పరికరాలను చేతితో తాకరాదని హెచ్చరించారు. విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియ ్జేయాలని కోరారు. మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేసే సమయంలో భక్తులు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడా లని తెలిపారు. అత్యవసర వాహన ాలు, సేవలకు ఆటం కం కలగకుండా మండపాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 26వ తేదీ వరకు గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫరా అందించనున్నట్లు సీఎండీ పి. పుల్లారెడ్డి తెలిపారు. 500 వాట్లకు రూ.1,000, 1,000 ఎ ాట్లకు రూ.2,2 50 చొప్పున తాత్కాలిక విద్యు త్ సరఫరా రుసుము ఉంటుందని వెల్లడించారు. దరఖాస్తు రుసుము రూ.100గా నిర్ణయించినట్లు తెలిపారు. గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ కోసం స్వర్ణ గ్రామ/వార్డు సచివా లయాలు, ఏపీసీ పీడీసీఎల్ వెబ్‌సైట్, మీసేవ కేంద్రాల ద్వారా దరఖ ాస్తు చేసుకోవచ్చని సీఎండీ తెలిపారు. మండపాల నిర్వాహకులు ఎట్టి పరిస్థి తుల్లోనూ చట్టవిరుద్ధంగా విద్యుత్‌ను వినియో గించరాదని సీఎండీ హెచ్చరించారు. అనధికారిక కనెక్షన్లు తీసుకోవడం లేదా అక్రమంగా విద్యుత్ వినియో గించడం గుర్తిస్తే నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలుతీ సుకు ంటామని స్పష్టం చేశారు . వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధ తో, ఆనందోత్సాహాలతో పాటు విద్యుత్ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సురక్షి తంగా జరుపు కోవాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి ఆకాంక్షి ంచారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన సత్తెనపల్లి వైశ్య యువనాయకులు



**సత్తెనపల్లి (సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** సత్తెనప ్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ భార్గవ్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణా నికి చెందిన ఆర్యవైశ్య యువ నాయకులు మంగళ ్వారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తల్లం సతీష్, కుకట్ల రాధాకృష్ణ, జవ్వాజి రవికృష్ణ, కొత్తమాసు సతీష్, బచ్చు గణేష్ తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతానికి సంబంధించిన అం శాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలి పారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలని వైఎస్ జగన్ సూచించినట్లు యువ నాయకులు తెలిపారు. తమను వైఎస్ జగన్‌ప ్హాన్‌రెడ్డిని కలిసే అవకాశం కల్పించిన నియోజక ్వర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ భార్గవ్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కుష్ఠు వ్యాధి నివారణపై ఆశా కార్యకర్తలకు అవగాహన



**రాజుపాలెం, సెప్టెంబరు 8 (ప్రభాతవార్త):** రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్ఠు వ్యాధి నివారణ సర్వేపై ఆశా కార్యకర్తలకు వైద్యాధికారి డాక్టర్ రవి తేజ నాయక్ అవగాహనా కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి తేజ నాయక్ మాట్లాడుతూ సెప్టెం బరు 11 నుంచి 24వ తేదీ వరకు గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహి ాంచాలని సూచించారు. ప్రతి కుటుంబంలోని ప్రతి సభ్యుడిని పరిశీలించి కుష్ఠు వ్యాధికి సంబంధించిన అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలన్నారు. చర్మంపై స్పర్శజ్ఞానం లేని మచ్చలు, తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు, చేతులు, కాళ్లలో మొద్దుబారడం, నరాలు మందంగా అనిపి ంచడం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి రిఫర్ చేయాలని సూ చించారు. కుష్ఠు వ్యాధి పూర్తిగా నయం చేయగల వ్యాధి అనే విషయాన్ని ప్రజలకు తెలియ ్జేయాలని అన్నారు. కుష్ఠు రోగుల పట్ల వివక్ష, అపోహలను తొలగించేందుకు కుటు ంబ సభ్యులు, గ్రామస్థులకు అవగాహన కల్పించాలని డాక్టర్ రవి తేజ నాయక్ సూచించారు. ఈ కార్యక్ర మంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వసంతరావు, ఆశా నోడల్ ఆఫీసర్ ఉషారాణి, ఆరోగ్య పర్యవేక్షకులు జీవన్ రావు ఎంఎల్‌హెచ్‌పీలు ప్రియదర్శిని, అలేఖ్య, శిరీష, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల ు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై దశలవారీ ఉద్యమం

**ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి**





**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమం చేపట్టనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ్కోరికల దినోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఆదివారం జరిగిన ఏపీయూడబ్ల్యూజే విస్తృత కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు ఆమోదించినట్లు మురళి తెలిపారు. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై కూడా సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఐ.వి. సుబ్బారావు మాట్లాడుతూ...జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేసినట్లు మురళి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయడం మినహా వారి ఇతర సమస్యల పరిష్కారంపై ఆశించిన స్థాయిలో చొరవ చూపలేదని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన జర్నలిస్ట్ హౌసింగ్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, సుదీర్ఘకాలం జర్నలిజం రంగంలో సేవలందించిన వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. గతంలో అమలులో ఉన్న జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని కోరినట్లు తెలిపారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారి రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఐ.వి.సుబ్బారావు పేర్కొన్నట్లు మురళి తెలిపారు. అక్టోబర్ 2 నుంచి ్కోరికల దినోత్సవం నిర్వహించి, అనంతరం దశలవారీగా ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన వెల్లడించినట్లు చెప్పారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం సాధించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఏపీయూడబ్ల్యూజే నాయకత్వం స్పష్టం చేసినట్లు మురళి తెలిపారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు పిలుపునిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**సత్తెనపల్లి (సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** మెడిక ్ల్ అండ్ హెల్త్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మంగళవారం సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రి ఆవరణలో నల్ల మాస్కులు, నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, క్రమబ ద్ధీకరణ జరిగే వరకు 100 శాతం జీతాలు చెల్లించ ాలని వారు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, పీఎఫ్ అమలు చేయాలని, ఉద్యోగులకు బదిలీలకు అవ కాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశి ంచిన గడువులోగా కాంట్రాక్టు ఉద్యోగుల సమస ్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్తులో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి చెందిన స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, రేడియోగ్రాఫర్, ఓటీ టెక్నీషియన్ తదితర కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆయుష్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ ఆర్. శ్రీనివాస్**



**రాజుపాలెం, సెప్టెంబరు 8 (ప్రభాతవార్త):** పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం పార్వతీపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల (ఉర్దూ) మరియు ఎస్టీ కాలనీలో సీజనల్ వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సుతో పాటు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆయుష్ శాఖ డైరెక్టర్ శ్రీ రోణంకి గోపాలకృష్ణ, ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ ఎం. శేఖర్ రాజు ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు, నీరసం నుంచి రక్షణ పొందేందుకు ప్రతిరోజూ 2 నుంచి 3 లీటర్ల నీటిని తాగడంతో పాటు కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. తరచూ నీరు తాగుతూ నిమ్మరసం, కొబ్బరి నీరు, సబ్జా నీరు, రాగిజావ, సంకటి, మజ్జిగ వంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఒక గ్లాసు నీటిలో నిమ్మరసం, చిటికెడు ఉప్పు, కొద్దిగా కండ చక్కెర కలిపి తీసుకోవడం ద్వారా నీరసం నుంచి ఉపశమనం పొందవచ్చని వివరించారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఆయుష్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ కాసిం, గ్రామ పెద్దలు ఆదిలక్ష్మి, రత్తమ్మ, గణేష్, వెంకట్రావు, నరసింహారావు, చెంచయ్య, వాలిబాయ్, సిబ్బంది, కాంపౌండర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను కలిసిన సింగారెడ్డి కోటిరెడ్డి, మాజీ మంత్రి శ్రీమతి విడదల రజిని



**చిలకలూరిపేట(సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిను ఈరోజు తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. నాదెండ్ల పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులో ఇటీవల అరెస్టై బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన అనంతరం కోటిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి ను కలిశారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి ఎదుర్కొంటున్న రాజకీయ వేధింపులు, అక్రమ కేసులు, కేసులో అధికారపక్ష నాయకుల ప్రమేయం, ఆయన కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాజీ మంత్రి శ్రీమతి విడదల రజిని గారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. కోటిరెడ్డి , ఆయన కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న పరిస్థితులను జగన్ అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అధైర్యపడవద్దని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జగన భరోసా ఇచ్చారు. ప్రజల కోసం, పార్టీ కోసం ధైర్యంగా నిలబడాలని సూచించారు.

## సరికొండ భ్రమరాంబకు విశిష్ట సేవారత్న పురస్కారం



**సత్తెనపల్లి (సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ బోటిక్ ఆర్టిస్ట్ శ్రీమతి సరికొండ భ్రమరాంబకు విశిష్ట సేవారత్న పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక భాషా సాంస్కృతిక శాఖ, కాసుల పురుషోత్తమ కవి ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బోటిక్ రంగంలో అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. బోటిక్ రంగంలో నూతన మోడళ్లను రూపొందిస్తూ, తన కళా నైపుణ్యంతో ప్రత్యేక గుర్తింపు పొందిన భ్రమరాంబ.. అనేక మంది పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టించి అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన నిర్వాహకులు విశిష్ట సేవారత్న పురస్కారంతో సత్కరించా రు. వారం సత్తెనపల్లిలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన కార్య క్రమంలో సరికొండ భ్రమరాంబకు పురసా ్కరాన్ని అం దజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు ఆమెను అభినందించారు. భ్రమరాంబ మాట ్లాడుతూ.. భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టించి అందిస్తూ తన సేవలను కొనసాగిస్తానని తెలిపారు.

## డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ

**140 మంది నిరుపేదలకు ఉచితంగా భోజన పంపిణీ**



**సత్తెనపల్లి (సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో అమరావతి బస్టాండ్ వద్ద మంగళవారం మధ్యాహ్నం డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని 139వ సారి నిర్వహించారు. దాత గోరంట్ల మాధవరావు తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు పిచ్చయ్య అందించిన ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా 140 మంది నిరుపేదలకు ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. దాతల సహకారంతో వరుసగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నిరుపేదలకు ఉచితంగా ఆహారం అందిస్తున్న అప్పాపురపు నరేంద్ర సేవలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అప్పాపురపు సూర్యకుమారి, కట్టమూరి అప్పారావు, సురే రామకోటేశ్వరరావు, పెరుమాళ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో వ్యక్తికి రిమాండ్



**చిలకలూరిపేట(సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** పాతకక్షల నేపథ్యంలో వేణు అనే వ్యక్తి పై సాయి అనే యువకుడు కత్తి తో దాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన నాదెండ్ల పోలీసులుకత్తి తో హత్యాయత్నంకు పాల్పడిన నిందితుడు సాయి ని కోర్టు లో హాజరునేరం రుజువు కావడంతో నిందుతుడు సాయికి 14 రోజులు రిమాండ్ విధించిన చిలకలూరిపేట కోర్టు. సబ్ జైలుకు తరలించిన పోలీసులు

## ఆకట్టుకున్న నాదస్వర కచేరి

**నరసరావుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ::** స్థానిక శ్రీ శృంగేరి శంకర మఠంలోని శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి ప్రాంగణంలో శ్రీ వైఖానస దివ్య సిద్ధాంతవివర్ధినీసభ(తిరుమల) గౌరవాధ్యక్షులు డాక్టర్ రొంపిచర్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నాదస్వర కచేరి శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. ఆల్ ఇండియా రేడియో ఆర్టిస్ట్, ప్రముఖ నాదస్వర విద్వాంసులుచిన్నంరాజు గణపతి ప్రార్థనతో ప్రారంభించారు. అనంతరంఅన్నమయ్య, రామదాసు, నారాయణ తీర్థులవారికీర్తన లు, త్యాగ రాజు కృతులతో ఆన శ్రవణానందంగా నాదస్వర కచేరి కొనసాగించారు. ప్రతి కీర్తన పట్ల శ్రోతలు ఆసక్తిగా విని కరతాళ ధ్వనులతో ఆయనను ప్రోత్సహించారు. మరో నాదస్వర విద్వాంసుడు షేక్ బాల సైదా (తెలంగాణ) వాద్య సహకారం అందించారు. కాగా కంచికామకోటి పీఠానికి చెందిన పోతన పల్లి రామాంజనేయులు, మరో వ్యక్తి తాళ్లూరి వెంకటేశ్వరరావు అందించిన డోలు వాద్య సహకా ారం ఈ కచేరికి హైలెట్ గా నిలిచింది. జానయ్య శృతి, కె.వేణుబాబు ,షేక్ ఉస్మాన్ అందించిన తాళ సహకారం రక్తి కట్టించింది. కాగా శృంగేరి మఠం మేనేజర్ కేవికే నాగరాజు ఈ కచేరిని ప్రారంభిస్తూ చిన్నంరాజు ప్రతిభను కొనియాడారు. నిర్వాహకులు డాక్టర్ రొంపిచర్ల ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీవైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ(తిరుమల) ఆధ్వర్యంలో ్నిర్వహిస ్తున్నామని, చిన్నంరాజు గత 50 ఏళ్లుగా నాదస్వర కచేరీలు రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది ప్రోగ్రామ్ లు నిర్వహిం చారన్నారు. దాదాపు అన్ని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ప్రముఖమైన రోజుల్లో కచేరీలు చేశారని వివరించా రు. అనంతరం చిన్నం రాజును, వాద్య సహకారం అందించిన బృందాన్ని ఘనంగా సత్కరించారు.

## సనా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భారత్ గురు రత్న 2026 అవార్డు గ్రహీతకు ఘన సన్మానం




**చిలకలూరిపేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :::** ఆక్స్‌ఫర్డ్ ఐఐటీ స్కూల్ (ఆక్స్‌ఫర్డ్ జెనిత్ వేదిక) ప్రాంగణంలో సనా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ (శీతివితి) ఆధ్వర్యంలో ్భారత్ గురు రత్న 2026 అవార్డు గ్రహీత షేక్ కరీముల్లా గారిని ఘనంగా సన్మానించారు. సొసైటీ ప్రెసిడెంట్ యూసుఫ్ అలీ గారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వ హించిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ్పెద్దలను మరియు తల్లిదండ్రులను ఎలా గౌరవించాలి” అనే అంశంపై ముఫ్తీ అనాస్ ఖాన్ నద్వీ గారు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. పెద్దలను గౌరవించడం, తల్లిదండ్రుల పట్ల ప్రేమ, బాధ్యత, విధేయత వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని ఆయన సూచించారు. అనంతరం ్భారత్ గురు రత్న 2026 అవార్డును అందుకున్న షేక్ కరీముల్లా గారి విశిష్ట సేవలను సనా కమిటీ సభ్యులు కొనియాడారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు, చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. తదుపరి అందరి సమక్షంలో షేక్ కరీముల్లా గారిని శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సనా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు, మాజీ వైస్ చైర్మన్ వేటపాలెం సుభాని, క్వాజి ముఫ్తీ అనాస్, షేక్ నాసర్వలి పెద్దలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

9PLD 7fff.qxd:9PLD 7.qxd 01/01/2001 10:59 Page 1



## ముగ్గురు యువకులపై గేమింగ్ యాక్ట్ కేసు నమోదు

**రెంటచింతల ప్రభాతవర్త సెప్టెంబరు 8:** మండల కేంద్రమైన రెంటచింతలలోని సెయింట్ ఆన్స్ పాఠశాల సమీపంలో ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్న ముగ్గురు యువకులపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సీహెచ్ నాగార్జున చెప్పారు. వారి వద్ద నుండి సెల్ ఫోన్ స్వాధీన పర్చుకున్నామన్నారు.యువత బెట్టింగ్లకు, చెడు వ్యసనాలకు పాల్పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు వారి అలవాట్లను పర్యవేక్షి ంచాలని ఎస్ఐ కోరారు. కేసు నమోదు అయిన ముగ్గురు యువకులను బుధవారం కోర్టులో హాజరుపర్చనున్నట్లు పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అదాలత్

**సత్తెనపల్లి (సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** నరసరా వుపేట డివిజన్లోని సత్తెనపల్లి టౌన్ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న ప్రత్యేక విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎఫ్ఏసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సుందరబాబు తెలిపారు.సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న కాకతీయ ఫంక్షన్ హాల్లో సెప్టెంబర్ 10వ తేదీ ఉదయం 10.30 గంటలకు గౌరవ అధ్యక్షులు ఎస్. విక్టర్ ఇమ్మానియేల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యుత్ వినియె ాగదారులు తమ విద్యుత్ బిల్లులకు సంబ ంధించిన సమస్యలు, లోవోల్టేజీ, విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలను ఈ అదాలత్లో స్వయ ంగా తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సుందరబాబు సూచించారు.

## వీధి కుక్కల స్వైర విహారం..పట్టించుకోని అధికారులు

**రెంటచింతల ప్రభాతవార్త సెప్టెంబర్ 8:** మండల కేంద్రమైన రెంటచింతల లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి.కాలనీలలో మరియు రోడ్లపై గుంపులు గుంపులుగా సంచరిస్తూ చిన్నపిల్లలు,మహిళలు,వృద్ధులు, సైకిల్, ద్విచక్ర వాహనదారులను వెంబడించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేతెత్తు తున్నారు. రాత్రి సమయాలలో సైతం రోడ్లపైకి వచ్చి నడుచుకుంటూ వేళ్లే వారిపై వీధి కుక్కలు పలువ ార్లు దాడులు చేసిన దాఖలాలు ఎన్నో....గ్రామంలో ప్రధాన రహదారిపై రాత్రి వేళ ప్రయాణించే ద్విచక్ర వాహన దారులపై విరుచుకుపడి వారిని ప్రమాదాలకు గురిచేసిన సందర్భాలు లేకపోలేదు అయిన అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.గ్రామంలో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగింది. గతంలో పలు కాలనీలలో చిన్నారులపై వీధి కుక్కలు దాడులు చేసి గాయాలు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మరోమారు పెద్ద ప్రమాదం చోటు చేసుకోక ముందే అధికారులు స్పందించి వీధి కుక్కలను బెడద నుంచి ప్రజలను విముక్తులను చేయాలి.వీధి కుక్కల నిర్మూలనకు అధికారుల చర్యలు నామమాత్రం..వీధి శునకాల నిర్మూలనకు అధికారుల చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. నిత్యం ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు అందిన అధికారులు మాత్రం వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడలేకపోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎప్పుడో ఒక్కసారి వీధి కుక్కలను పట్టుకోని పోయి అనంతరం చేతులు దులుపుకోవడం పంచాయతీ అధికారుల వంతుగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు వీధి కుక్కల స్వైర విహారంపై స్పందించి నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరతున్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు కేరిడ్జ్ విద్యార్థి ఎంపిక



**నరసరావుపేట టౌన్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : :** అండర్-17 జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికె ట్ పోటీలకు స్థానిక కేరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి డి.వి.యస్. రోహిత్ ఎంపికైనట్లు చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ జి.బర్నబాస్ తెలియజేశారు. ఆగస్టు 8,9తేదీలలోకాజీపేటలో నిర్వహించిన అండర్-17రాష్ట్రస్థాయిటెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలో కొన్ని నేషనల్ ప్రోబ్లెస్ తీసి సెప్టెంబర్ 7 వ తేదీన విడుదల చేయడంజరిగిందన్నారు.అందులోడి.వి.యస్.రోహిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. డిసెంబర్ 1 4 వ తేదీ వరకుజమ్మూ కాశ్మీర్ లో జరిగే అండర్ 17 జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలలో ఆంధ్ర జట్టు తరుపున రోహిత్ ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.ఈ సందర్భంగా రోహిత్ ని స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు అభి నందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠ శాలకు గర్వకారణమని నాతాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రి న్సిపల్ జి.బర్నబాస్, అకామిక్ సీఈఓ విజరాజు, క్యాంపస్ ఇంచార్జి కోట బాపూజీ , ఆక్టివిటీ కో ఆ ర్డినేటర్ పూదోట జగదీష్, పి.ఈ.టి కిషోర్ బాబు, ఎం. మోనిక పాల్గొని రోహిత్ ని అభినందిం చారు.

## ఎంపీఎం విద్యార్థినులకు ఉద్యోగాలు



**రొంపిచర్ల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ::** నరసరావుపేట మంలం కేసనపల్లి గ్రామం లోని ఎంపీఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ఖి10,000 కోడ ర్స్ఖి ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. కళాశాలకు చెం దిన 90 మంది విద్యార్థినులు ఈ ఎంపిక ప్రక్రియకుహాజయ్యారు. గ్రూప్ డిస్కన్, అనంతరం వ్యక్తిగత ఇంటరూ ్వలునిర ్వహించి ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థినులను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృధ్వీరాజ్ తెలిపారు. చదువుకునే సమయంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం వల్ల విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని కళాశాల చైర్మన్ మేరమెట్ల శేషగిరిరావు అన్నారు. భవిష్యత్తులోమరిన్ని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకుని విజయాలు సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలుదోహ పడతా య న్నారు. ఎంపికైనవిద్యార్థినులకు సంస్థ తరఫున 4 నెలల ఉచిత ఇంర్నిష్అందించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు తెలిపారు. ఇంటర్న్షిప్ అనంతరం పనితీరు ఆధారంగా వార్షిక వేతనం రూ 4 లక్షల వేతనం చెల్లిస్తారని తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రొఫె సర్ జె. రవిశంకర్, సంస్థ హెచ్ఆర్ ప్రతినిధులు ఆర్. చంద్రమోళి పి.భరత్ చంద్ర పాల్గొన్నారు.

## నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు



**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ::** జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 8 వరకు నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో నేత్ర దానంపై అవగాహన కార్యమ్రాలు, ర్యాలీలు చేపట్టారు. ఈ సంర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చుక్కా రత్న మన్మోహన్ మాట్లాడుతూ మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా అంధులకు చూపు ప్రసాదించచ్చన్నారు. జిల్లాలో 50 మందిని ప్రోత్సహించి 100 కార్నియాలను దానం చేయించి, 100 మందికి చూపు ప్రసాదించేందుకు కృషి చేసిన సామాజిక కార ్యకర్త సంద్రపాటి చలపతిరావును అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అంధత్వ నియంత్రణ అధికారి డాక్టర్ ఆలా భువనేశ్వరి, నేత్ర వైద్య సహాయకులు ఏ.గురుస్వామి, పీవీడీ శిరామ సుబ్బారావు, మర్లపాటి రామకృష్ణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 10న పల్నాడు జిల్లా ఈత ఎంపికలు

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్8,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లాస్విమ్మింగ్ అసోసియేషన్ (శిదీళీతి) ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా ఈత ఎంపికలు-2026 ఈ నెల 10వ తేదీన నరసరావుపేటలోని ఎస్ఎస్అండ్ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్లో నిర్వహించనున్నట్లుఅసోసియేషన్ కార్యదర్శి వై.వి. సుబ్బారెడ్డి తెలిపారు.ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచే ఈతగాళ్లను ఎంపిక చేసి, సెప్టెంబర్ 20న నిర్వహించనున్న 1వ షార్ట్ కోర్స్ సీనిర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్-2026లో పల్నాడు జిల్లా తఫున పాల్గొనే జిల్లా జట్టును ఎంపిక చేనున్నట్లు పేర్కొన్నారు.సీనియర్ విభాగంలో నిర్వహించే ఈ ఎంపికలకు 01012008కు ముందు జన్మించిన పల్నాడు జిల్లాకు చెందిన ఈతగాళ్లు అర్హులని తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు ళీనీ। గిఁదీ నమోదు చేసుకోవడం తప్పనిసరి అని, సెప్టెంబర్ 10న ఉదయం 8 గంటలకు స్విమ్మింగ్ పూల్ వద్దకు చేరుకోవాలని సూచించారు. క్రీడాకారులు అవసమైన క్రీడా సామగ్రితో పాటు సంబంధిత పత్రాలను వెంట తీసుకురావాలని కోరారు.పల్నాడు జిల్లాకు చెందిన అర్హత కలిగిన ఈతగాళ్లు అధిక సంఖ్యలో ఎంపికలకు హాజరై తమ ప్రతిభను చాటుకోవాలని సుబ్బారెడ్డి కోరారు. జిల్లా జట్టుకు ఎంపికై రాబోయే పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పల్నాడు జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షి ంచారు.

## బోటిక్ ఆర్టిస్ట్ సరికొండ భ్రమరాంబకు విశిష్ట సేవారత్న పురస్కారం



**సత్తెనపల్లి టౌన్ సెప్టెంబర్8 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ బోటిక్ ఆర్టిస్ట్ శ్రీమతి సరికొండ భ్రమరాంబ ఖివిశిష్ట సేవారత్నఖి పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక భాషా సంస్కృతిక శాఖ, కాసుల పురుషోత్తమ కవి ఫౌండేషన్ ఇండియాట్రస్ట్ సంయుక్త నిర్వహణలో ఈ పురస్కార ప్రధానోత్సవం వైభవంగా జరిగింది.బోటిక్ రంగంలో నూతన మోడల్స్ను పరిచయం చేయడంతో పాటు, అనేకమంది పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్లు కుట్టి అందిస్తూ ఆమె చేస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా నిర్వాహకులు ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పట్టణ ప్రముఖ ులు, పలు సంఘాల నాయకులు సరికొండ భ్రమరాంబకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫార్మ్ అందజేస్తూ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

## సత్తెనపల్లి రూరల్ మండలంలో 25 గ్రామ పంచాయతీలు

### 264 వార్డులు.. 61,856 మంది ఓటర్లు

**సత్తెనపల్లి (సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** సత్తెనపల్లి రూరల్ మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటి పరిధిలో 264 వార్డులు ఉన్నాయని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 61,856 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

మొత్తం ఓటర్లలో ఎస్టీ ఓటర్లు 1,896 మంది, ఎస్సీ ఓటర్లు 19,594 మంది, బీసీ ఓటర్లు 17,773 మంది, ఇతర కేటగిరీలకు చెందిన ఓటర్లు 22,594 మంది ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలను సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

### కలెక్టర్ కృతిక శుక్ల



**నరసరావుపేట క్రైమ్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** జిల్లాలో రహదారిప్రమాదాలను నివారించి ప్రల ప్రాణాలను కాపాడేందుకు సంబంధిత శాల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా చిలకలూరిపేట పురుషోత్తంపట్నం జంక్షన్ వద్ద ఆగస్టు నెలలో జరిగిన ఆటో ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై అధికారులు సమీక్షి ంచారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా, మరో ఆరుగురుగాయడిన నేపథ్యంలో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా తీసుకోవాల్సి న చర్యపై చర్చించారు.జిల్లాలో రహదారి ప్రమాదాల పరిస్థితి, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలు,హాట్స్పాట్లు, బ్లాక్స్పాట్లవద్ద చేపడుతున్న చర్యలు, రహదారి భద్రత ప్రమాణాలపై కలెక్టర్ సమీక్షించారు. చిలకలూరిపేట హైవేపై ఐదు హాట్స్పాట్లు, నాలుగు బ్లాక్స్పాట్లను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు.పురుషోత్తంపట్నం జంక్షన్, ఎన్ఆర్టీ జంక్షన్ వద్ద రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్రమదారులకు నోటీసులు జారీ చేసి, ఆక్రమలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని చిలకలూరిపేట ఆర్డీవోను ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ డివైడర్ల మధ్య ఏర్పాటు చేసిన ప్రకటన బోర్డులను కూడా తొలగించాలని సూచించారు. ప్రమాదాలపైప్రజలకు,వాహనదారులకు ముందస్తుగా అవగాహన కల్పించాలని పోలీసు, ఆర్టీవో అధికారులకు సూచించారు. ప్రమాదం జరిగిన ప్రతి ప్రాంతాన్ని పరిశీలించిబ్లాక్స్పాట్లను గుర్తించి, అక్కడ తగిన భద్రతా చర్యలు చేపట్టం ద్వారా మరోసారి ప్రమాదాలు జరకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పురుషోత్తంపట్నం వద్ద జరిగిన ప్రమాదానికి సంబంధించిన వివరాలను పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు కలెక్టర్కు వివరించారు.సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, డీఎస్పీ ఎం. హనుమంతరావు, జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవ్ కుమార్తో పాటు పోలీసు, రవాణా, ఆర్అండ్బీ, నేషనల్ హైవేస్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్షరమే ఆయుధం.. అక్షరాస్యతతోనే అభివృద్ధి



**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను సాధించి, తద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకుని ఆ జ్ఞానాన్ని సమాజానికి,దేశానికి పంచాలని మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు(పల్నాడు జిల్లా దిశ కమిటీ సభ్యులు,శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు) మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు.అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని మాచర్ల పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో మాచ ర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర ్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన మెట్టు గోవిందరెడ్డి విద ్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.అక్షరమే ఒక ఆయుధ్ధం అని పేర్కొన్న ఆయన..ఆ ఆయుధాన్ని సద్వినియోగం చేసుకుని ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిరక్షరాస్యతను తొలగించేందుకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.వేస వి,సంక్రాంతి,దసరా సెలవుల్లో విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్లినప్పుడు అక్కడ ఎవరైనా నిర క్షరాస ్యులు ఉంటే వారికి అక్షరజ్ఞానం అందించే బాధ్యత తీసుకోవాలని కోరారు.తద్వారా మహనీయులు కలలుగన్న నవభారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు.నిరక్షరాస్యత కారణంగా ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను గమనించి, భవిష్యత్ తరాలు అలాంటి సమస్యలను ఎదుర్కొకు ండా ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత అందరిపై ఉందన ్నారు.ఒక్క సిరా చుక్క లక్షలాది మెదళ్లను కదిలించే శక్తిని కలిగి ఉంటుందని, విద్య ద్వారా జ్ఞానం పెరిగి,ఆ జ్ఞానాన్ని పదిమందికి పంచే నైపుణ్యం అలవడుతుందని తెలిపారు.విద్యే సర్వ సమ ఃస్యలకు పరిష్కారమని, విద్య ద్వారా పరిష్కరించలేని సమస్య ఏదీ లేదని స్వామి వివేకానంద చెప్పిన సూక్తులను ఈ సందర్భంగా విద్యార్థులకు గుర్తుచేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యావంతులైతే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని గోవిందరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ న్యాయవాది రామ్ నాయక్,న్యాయవాది పుల్లారావు,పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, పీఈటీ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

### - ఎమ్మెల్యే డా. చదలవాడ



**నరసరావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వాస్తవ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో సర్థవంతంగా తిప్పికొట్టేందుకు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా విని యోగించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదవాడ అరవింద బాబు అన్నారు .మంగళగిరిలోని తెలు గుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న లీడర్షిప్ ట్రైనింగ్ కాంక్లేవ్లో మంగళవారం ఆయన పాల్గొన్నారు. స్థానిక సంస్థలఎన్నికలవ్యూహాలు, ప్రజా సమస్యల పరిష్కారం, రాజకీయ కమ్యూనికేషన్, సోషల మీడియా వినియోగం తదితర అంశాలపై సదస్సులో చర్చించిట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సోల్ మీడియాను తేలికగా తీసుకోకుండా ప్రజలతో నిరం తరం అనుసంధానమయ్యే సాధనంగా ఉపయోగించుకోవాలన్నారు.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు,సంక్షే మకార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఎప్పటికప్పుడుప్రజలకు తెలియజేయాల్సి న బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న విమర్శలు, దుష్ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో వాస్తవాలతో తిప్పికొట్టాలని సదస్సులో చర్చించినట్లు అరవింద బాబు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ విధానా లను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి మరింతవి స్తృతంగా తీసుకెళ్లాల్సి న అవసరం ఉందన్నార ు.రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నిల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష ్యంగా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగాపనిచే యాలనిసదస్సుల ో చర్చించినట్లు చెప్పారు. గ్రామ, వార్డు స్థాయి నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజాసస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు.పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు అండగా నిలిచేందుకు ప్రమాద బీమా, వారి కుటుంబాలకు నామ్యైన విద్య అందించే చర్యలను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే డా. అరవింద్ బాబు తెలిపారు.

## రాజీ మార్గమే రాజమార్గం

### 12న జాతీయ లోక్ అదాలత్

### రాజీ మార్గంలో కేసుల పరిష్కారానికి సువర్ణ అవకాశం

**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** చట్టపరమైన సమస్యలు,కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించుకునేందుకు ఈ నెల 12న మూడవ వార్షిక జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మాచర్ల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వెల్లడించింది.మాచర్ల,దుర్గి, వెల్దుర్తి మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది.మాచర్ల కోర్టు ప్రాంగణంలోని స్థానిక మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో, సుప్రీంకోర్టు,హైకోర్టు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సూచనల మేరకు రాజీకి ఆమోదయోగ్యమైన సివిల్,క్రిమినల్ కేసులను లోక్ అదాలత్లో పరిష్కరించనున్నట్లు తెలిపింది .లోక్ అదాలత్లో ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవచ్చని పేర్కొంది.ఈ కేసులకు అవకాశంప్రామిసరీ నోట్ కేసులు ,బ్యాంకు, ఫైనాన్స్ కేసులు,ఆస్తి వివాదాలు,వివిధ సివిల్ వ్యాజ్యాలు,చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు,వరకట్న వేధింపులు,భరణం,సీనియర్ సిటిజన్ల కేసులు,గృహహింస,కొట్లాట,ప్రమాద పరిహారం తదితర రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించింది.కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసుల కారణంగా సంవత్సరాల తరబడి సమయం,ధనం వృథా కాకుండా లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని తెలిపింది.ఇరుపక్షాలు స్వచ్ఛందంగా రాజీకి అంగీకరించిన అనంతరం జారీ చేసే లోక్ అదాలత్ అవార్డు తుది నిర్ణయంగా పరిగణించబడుతుందని పేర్కొంది .ఉచిత న్యాయసేవలుమాచర్ల కోర్టు ప్రాంగణంలోని మండల లీగల్ సర్వీసెస్ కమిటీలో ప్రీలిటిగేషన్, మధ్యవర్తిత్వ సేవలు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది.పెండింగ్ కేసుల్లో వాది, ప్రతివాది సమక్షంలో వారి స్వేచ్ఛాయుత అంగీకారంతో న్యాయ సహాయ ం,మధ్యవర్తిత్వం పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు పేర్కొంది.కోర్టు కేసులు పెండింగ్లో ఉన్న కక్షి దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం,ధనం ఆదా చేసుకోవాలని,సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్ను ఆశ్రయించాలని లీగల్ సర్వీసెస్ కమిటీ సూచించింది."రాజీ మార్గమే రాజమార్గం" అనే భావనతో ప్రజలు లోక్ అదాలత్లో పాల్గొని తమ కేసులను పరిష్కరించుకోవాలని పిలు

## కరాటే టోర్నమెంట్లో సత్తా చాటిన సత్తెనపల్లి విద్యార్థులు



**సత్తెనపల్లి (సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** కర్నూలులోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 6వ తేదీన నిర్వహించిన ఇన్విటేషన్ నేషనల్ కరాటే టోర్నమెంట్లో సత్తెనపల్లి ఏవీఆర్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ కేటగిరీల్లో పాల్గొన్న విద్యార్థులు పలు పతకాలను సాధించి సత్తెనపల్లికి గుర్తింపు తీసుకొచ్చారు.బాలికల సబ్ జూనియర్ కట్టా విభాగంలో..జి. హన్విక, పి.డీ.యస్.యస్. పూజిత గోల్డ్ మెడల్స్ సాధించగా, డి. బాల వైష్ణవి సిల్వర్ మెడల్ సాధించింది. జి. చైత్ర కృతిక, పి. డింపు, పి. రమ్యశ్రీలు బ్రాంజ్ మెడల్స్ సాధించారు.బాలుర సబ్ జూనియర్ కట్టా విభాగంలో..ఎం. బాలాజీ, పి. రఘునాథ్, ఎస్. బిందుమాధవ్, డి.టి. సాయిదుర్గ, జి.ఎస్. వెంక ట్, బి. క్యాతిశ్వర్, వై.జి. శ్రీకర్, టి. ని హాల్, కె. రుద్రాంశ్, ఆర్. బాలాజీ, ఎ. కార్తికే యలు గోల్డ్ మెడల్స్ సాధించారుపి. ఆదిత్యవర్ధన్, బి. శ్రీ, కె. అభిలాష్లు సిల్వర్ మెడల్స్ సాధి ంచగా, పి. పవన్, పి. సాయి, బి. ప్రణవ్ దార్మిక్, ఆర్. సిద్ధార్థలు బ్రాంజ్ మెడల్స్ సాధిం చారు.ఈ సందర్భంగా విజేతలను ఏవీఆర్ కరాటే అకాడమీ నిర్వాహకులు, కోచ్లు, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేస్తూ జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచడం అభినందనీయమని పేర్కొన్నారు.

## యూరియా కలిసిన మేత తిని 18 ఆవులు మృతి



**ముప్పాళ్ల 08 సెప్టెంబర్ ప్రభాత వార్త:** సత్తెనపల్లి న్యూస్ మాదల (ముప్పాళ్ళ):పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తెలుగుదేశం పార్టీ నాయకుడు, ముప్పాళ్ళ సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ డిసి చైర్మన్ గోగినేని కోటేశ్వరరావుకు చెందిన 18 ఆవులు యూరియా కలిసిన మేత తిని ప్రాణాలు కోల్పోయాయి.మాదల శివారులోని గోగినేని కోటేశ్వరరావుకు చెందిన ఖిఅమరావతి గో సంరక్షణ శాలఖి షెడ్డులో ఈ దుర్ఘటన జరిగింది. నిన్న కురిసిన భారీ వర్షానికి షెడ్డులో నిల్వ ఉంచిన యూరియా కరిగి పశువుల మేతలో కలిసిపోయింది. ఈ విషయాన్ని గమనిం చకపోవడంతో, యూరియా ఉన్న చోటే మేత వేయగా.. దానిని తిన్న 18 ఆవులు షెడ్డులోనే ఒకేసారి మృత్యువాత పడ్డాయి.ఒకేసారి 18 ఆవులు మృతి చెందడంతో గో సంరక్షణ శాల వద్ద తీవ్ర విషాద ఛాయలు అలవ ుకున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## ప్రజా కళలతో సమాజాన్ని జాగృతం చేసిన గరికపాటి రాజారావు



**సత్తెనపల్లి (సెప్టెంబర్ 8, ప్రభాతవార్త):** డాక్టర్ గరికపాటి రాజారావు ప్రజా కళల ద్వారా సమాజాన్ని జాగృతం చేశారని రైతు సంఘం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య అన్నారు. మంగళవారం స్థానిక పుతుంబాక భవన్లో నిర్వహించిన గరికపాటి రాజారావు 63వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు పొట్టి సూరి ప్రకాష్రావు అధ్యక్షత వహించారు.ముందుగా గరికపాటి రాజారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గద్దె చలమయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రాజారావు వామపక్ష ఉద్యమాల పట్ల ఆకర్షితులై ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారని తెలిపారు. 1955లో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రాకపోవడంతో ఆనాటి అభ్యుదయ రచయితలు, కళాకారులు సినిమా రంగంలోకి ప్రవేశించారని అన్నారు.అయితే గరికపాటి రాజారావు ప్రజానాట్యమండలిని స్థాపించి అనేక మంది నూతన కళాకారులను తయారు చేశారని తెలిపారు. నాటకాలు రచించి, దర్శకత్వం వహించి అనేక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశారని కొనియాడారు. డాక్టర్ వృత్తిని చేపట్టిన రాజారావు అనేక మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించారని తెలిపారు.ప్రస్తుతం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టేందుకు జరుగుతున్న ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాల్సి న అవసరం ఉందన్నారు. గరికపాటి రాజారావు స్ఫూర్తితో సాంస్కృతిక ఉద్యమాలను చేపట్టాలని, ప్రత్యామ్నాయ కళారూపాలను, అభ్యుదయ కళలను రూపొందించాలని పిలుప ునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజానా ట్యమండలి మాజీ డివిజన్ అధ్యక్షులు దుగ్గి నాగేశ్వరరావు అభ్యుదయ గీతాలను ఆలపించారు. కార్యక్రమ ంలో ప్రజాసంఘాల నాయకులు ఇ. లింగయ్య, ఎ. వీరబ్రహ్మం, డి. విమల, ఇ. అరుణ, ఎ. వెంకటనారాయణ, పి. మహేష్, పి. ప్రభాకర్, బి. నాగేశ్వరరావు, ఆంజనేయరాజు, గడ్డం సు సులోవ్, చందా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ను ఆకస్మికంగా తనిఖీ

### ఈడీ ఎం. జగదీష్



**సత్తెనపల్లిటౌన్ ప్రభాతవార్త 8సెప్టెంబర్ :** సత్తెనపల్లి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ను ఆర్టీసీ మూడు జోన్ల ఇన్ఛార్జ్ (ఈడీ) ఎం. జగదీష్ ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో భాగంగా బస్టాండ్ ఆవరణ, ప్లాట్ఫారాలు, ప్రయాణికుల విశ్రాంతి గదులను ఆయన నిశితంగా పరిశీలించారు. బస్టాండ్లో అందుబాటులో ఉన్న తాగునీటి వసతి, పారిశుధ్య నిర్వహణ తదితర మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం ప్రయాణికులతో నేరుగా ముచ్చటించి, బస్సుల రాకపోకల సమయపాలన, కల్పిస్తున్న సౌకర్యాలపై వారి నుంచి ఫీడ్బ్యాక్ సేకరించారు.తర్వాత డిపో అధికారులతో కలిసి సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ, బస్టాండ్ నిర్వహణను సమర్థవంతంగా కొనసాగిస్తున్న స్థానిక అధికారులను, సిబ్బందిని ఈడీ జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రయాణికుల భద్రత, సమయపాలన విషయాల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిపో అధికారులు, బస్టాండ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విఫత్తులను ఎదుర్కోవడంపై అవగాహన కలిగి ఉండాలి



**వేమూరు సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త) :** విఫత్తులను ఎదుర్కొనే విషయాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కార్డ్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలియజేశారు. బుధవారం పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్డ్స్ సంస్థ చైల్డ్ లీడ్ డి ఆర్ ఆర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు విఫత్తులను ఎదుర్కొనే విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు సంభవించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూకంపాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాముకాటుకు గురైనపుడు ముందుగా చేపట్టాల్సిన చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.అనిత, డిఆర్ఆర్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సురేఖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



# జగన్‌తో మోహన్‌కృష్ణ భేటీ



రేపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో మంగళవారం వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ సమావేశ మయ్యారు.రైతుల సాగు నీటి సమస్యపై రేపల్లె నియోజకవర్గంలో నిర్వహించిన పాదయాత్ర, చోటుచేసుకున్న పరిణామాల గురించి వివరించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ పరంగా చేపడుతున్న కార్యక్రమాలను జగన్మోహన్ రెడ్డికి సమగ్రంగా వివరించారు.స్థానిక సంస్థల ఎని కలలో వైఎస్ఆర్‌సిపి విజయమే లక్ష్యంగా పనిచేస్తానని పీటా నాగమోహన్ కృష్ణ హామీనిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల,సెప్టెంబర్08,ప్రభాతవార్త.ప్రతినిధి: :** ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం,తీరప్రాంత బీచ్‌లను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రూపొందించిన




ప్రత్యేక గోడపత్రాలను మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎల్ నినో ప్రభావం వల్ల వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు,ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.ప్రకృతి వైపరీత్యాలు మన బాధ్యత మన భద్రత" అనే భావనను ప్రతి ఒక్కరిలోకి తీసుకెళ్లాలన్నారు. పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని,ప్లాస్టిక్ వాడకంతో జరిగే నష్టాలు, అనర్థాల పట్ల పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వాతావరణ మార్పు మన భూమి మన బాధ్యతఅనే లక్ష్యంతో బీచ్‌లను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని కోరారు.పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ,వైపరీత్యాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకుఈ నెల 8వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ హేమలత, ఏరియా కోఆర్డినేటర్లు వి.భగవాన్ దాస్, ఎన్.శ్రీలత, టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను సాధించాలి



**రేపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించి ఉన్నతస్థితికి చేరుకోవాలని రేపల్లె చైతన్య వేదిక అధ్యక్షుడు కొండపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.మంగళవారం పట్టణంలోని విశ్వ కళాశాలలో విద్యార్థుల భవిత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో స్థిరపడిన ప్రతిభావంతులైన ప్రముఖ ఇంజనీర్లను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ప్రణాళికాబద్ధంగా విద్యను పూర్తి చేసి డాక్టర్లు,ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా స్థిరపడాలని ఆయన సూచించారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు.మాదకద్రవ్యాల జోలికి పోరాదన్నారు.అలా చేస్తే జీవితాలు దుర్భరంగా మారతాయని చెప్పారు.శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతున్న నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలని కొండపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.విద్యాభివృద్ధి కోసం రేపల్లె రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.విశ్వ కళాశాలలో చదివిన 10 వేల మంది విద్యార్థులలో 8 వేల మంది విద్యార్థులు విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన తెలిపారు.విశ్వ కళాశాల కరస్పాండెంట్ శేషగిరిరావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి,కన్నా నటరాజు,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల,సెప్టెంబర్08,ప్రభాతవార్త.ప్రతినిధి: :** జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు చేపడుతున్న ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక,పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.ఒక ఆశా కార్యకర్త, ఒక పురుష వాలంటీర్‌తో కూడిన బృందం ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తారన్నారు.వ్యాధి లక్షణాలున్న అనుమానితులను పీహెచ్‌సీలకు తరలించి, వైద్యుల నిర్ధారణ అనంతరం వెంటనే ఉచితంగా ఎం.డి.టిమందులు అందజేస్తామని వివరించారు. ప్రారంభ దశలోనే చికిత్స పొందితే అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు.సర్వే బృందాలకు ప్రజలంతా సహకరించి వ్యాధి నిర్మూలనకు



కృషి చేయాలని కోరారు.అనంతరం వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిడాక్టర్ విజయమ్మ, జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ వి.సోమ్లా నాయక్, జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాదిక్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలి

**రేపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సమాజంలో హిందూ దర్మ రక్షణకు పాటుపడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ



అన్నారు.మండలంలోని గుడ్డికాయలంక శ్రీ అంకమ్మ తల్లి దేవాలయంలో జరిగిన ధార్మిక సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలలో భక్తితత్వంతో భజన సంకీర్తనలు,ధార్మిక ఉపన్యాసాలు నిర్వహించాలని అశ్లీల డిజె డ్యాన్సులు,పాటలకు అవకాశమివ్వరాదని సూచించారు.దేవాలయాలలో వారానికోసారి భజన సంకీర్తనలు,సత్సంగాలు నిర్వహిస్తూ హిందూ ధర్మం విశిష్టతను చాటిచెప్పాలని ఆయన కోరారు.అప్పుడే ధర్మరక్షణ సాధ్యపడుతుందని తెలియజేశారు.నెలకోసారి గ్రామస్థాయి ధార్మిక సమితి సమావేశం నిర్వహించుకోవాలన్నారు.సామూహిక హారతులు,నగర సంకీర్తనలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సత్యనారాయణ చెప్పారు.ఈ కార్యక్రమంలో జె.హేమశంకరరావు, సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు,ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, గుడ్డికాయలంక గ్రామ ధార్మిక సమితి సభ్యులు పేరం శ్రీనివాసరావు, కిషోర్, రాంబాబు, నర్యాప్రకాశరావు, చిన్న బసవయ్య,బొర్రా బుల్లెమ్మాయి,నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు యూడీఐడీ కార్డులు ఇవ్వాలి

## స్వర్ణ భవిత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ వినోద్‌కుమార్

**బాపట్ల,సెప్టెంబర్08,ప్రభాతవార్త.ప్రతినిధి:** స్వర్ణ భవిత పాఠశాలలోని ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు యూనిక్ డిజేబిలిటీ ఐడీ (యూడీఐడీ) కార్డులు అందించే ప్రక్రియను తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన స్వర్ణ భవిత



పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,పాఠశాలలోని అన్ని గదులను పరిశీలించారు.విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యాబోధన, అవసరమైన పరికరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలకు హాజరవుతున్న చిన్నారుల వివరాలను యూడైస్‌లో నమోదు చేసి, వారికి అపార్ ఐడీలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులకు సదరం ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వైద్య పరీక్షలకు సంబంధించి తక్షణమే స్లాట్లు బుక్ చేయాలని ఆదేశించారు.

**ఆధునిక పరికరాలు సిద్ధం చేయాలి**

స్వర్ణ భవిత పాఠశాలలో ఆధునికీకరణ పనులను త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పరికరాలు, ఉపకరణాలను సమకూర్చి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు.పాఠశాలలో నమోదైన 28 మంది విద్యార్థులకు ఫిజియోథెరపీ అందించేందుకు అవసరమైన సామగ్రిని సిద్ధం చేయాలని ఆదేశించారు.చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో విద్యాబోధన అందేలా అధికారులు,ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాల ఆవరణలో చిన్నారులను ఆకట్టుకునే మొక్కలను నాటాలని, పచ్చదనాన్ని పెంచాలని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానం అమలు చేయాలన్నారు.పాఠశాలలోని ప్రతి విద్యార్థికి ప్రత్యేక ప్రొఫైల్‌ను సిద్ధం చేసి, వారి విద్య, వైద్యం,ఇతర అవసరాలకు సంబంధించిన వివరాలను అందులో పొందుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌సింగ్, జోత్స్న, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ తదితరులు ఉన్నారు.

# జగన్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**రేపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పురపాలక సంఘంలోని జగన్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన కాలనీ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రహదారులపై గుంతలు ఏర్పడ్డాయని,కాలనీలో రెల్లిగడ్డి,ముళ్ళచెట్లు పెరిగాయని,రెండు నెలలుగా 70 విద్యుత్ స్తంభాలకు లైట్లు వెలగడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు.కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార ్యక్రమంలో అర్జీలు సమర్పించినా పరిష్కారానికి నోచుకోని పరిస్థితి నెలకొందన్నారు.ప్రధాన మెయిన్ రహదారుల అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన కోరారు.జనావాసాల మధ్య విష సర్పాలు సంచరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్‌కె షకీరా,వెంకటేశ్వరమ్మ,సింధు,రవికుమార్,నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు

# అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం




**రేపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** సమాజంలో అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవిచంద్ర కుమార్ చెప్పారు.మంగళవారం ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంలో భాగంగా తెలుగు,ఇంగ్లీష్ విభాగాల ఆధ్వర్యంలో అక్షరాస్యత దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని తెలిపారు.డిజిటల్ యుగంలో మానవ హక్కుగా విద్యావంతులు కావాలని సూచించారు.ప్రతి ఒక్కరూ విద్యావంతులయ్యేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన చెప్పారు.జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిసి విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోని ముళ్ళ మొక్కలను తొలగించారు. పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ప్రోగ్రామ్ అధికారి బుజ్జిబాబు,ఎన్‌సిసి ఇన్‌ఛార్జి మాణిక్యారావు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషిని మహోన్నతుడిగా చేసేది విద్య మాత్రమే



**కర్లపాలెం,సెప్టెంబర్08,ప్రభాతవార్త:** అక్షరముతోనే అభివృద్ధి సాధ్యమని,మనిషిని మహోన్నతునిగా చేర్చగలిగేది విద్య మాత్రమేనని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇన కొల్లు పోలీసురావు అన్నారు.అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమాన్ని సందర్భంగా కర్లపాలెం స్థానిక లంకాలవ దగ్గర ఉన్న గిరిజన పిల్లలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం సబ్ బ్రాంచ్ వారు పలకలను అందించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మందపాటి పరమానంద కుమార్ మాట్లాడుతూ ఎంతమందికి దానం చేసిన తరగనిది విద్య అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ రావు మాస్టర్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించేది విద్య మాత్రమే అన్నారు కావున పిల్లలందరిని చక్కగా చదివించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్ తో సభ్యులు యారం చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం

**నగరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు చదువు నేర్చుకుని మంచి జ్ఞానాన్ని, ఆలోచన శక్తిని పెంపొందించుకోవాలని శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిధిలోని శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పుస్తక పఠనాన్ని పెంపొందించడమే కాకుండా సృజనాత్మకత ఆలోచన




,వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని తెలియజేశారు. ఆంగ్ల విభాగాధిపతి మన్యం రూప వాణి ఆంగ్ల సాహిత్యం ప్రాధాన్యత వివరిస్తూ, సాహిత్యం విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలతో పాటు ఆలోచన శక్తి సృజనాత్మకత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఈజీ రైటింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి పి. శ్రీనివాసరావు, పి పరిశుద్ధ రావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రేపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులను దృష్టిలో ఉంచుకుని బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడుతుందని రేపల్లె విద్యుత్ శాఖ డిఇఇ డి.శ్యామ్ సుధాకర్ బాబు మంగళవారం తెలిపారు.రైల్వే స్టేషన్ నుండి పెద కూరగాయల మార్కెట్ వద్ద గల వినాయక గుడి వరకు,మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ఎస్టీయూ లక్ష్యం

**కర్లపాలెం,సెప్టెంబర్08,ప్రభాతవార్త,:** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే రాష్ట్రోపాధ్యాయ సంఘం లక్ష్యమని ఎస్టీయు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం కర్లపాలెం మండల అధ్యక్షులు వై. గుడేరంకయ్య,ప్రధాన



కార్యదర్శి,శ్రీనివాసరావు.ఆర్థిక కార్యదర్శి బుర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో మండలంలో ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమికపాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయసమస్యలను తెలుసుకుంటూ సభ్యత్వ నమోదు సేకరణ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్టీయు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఎంతో ఉద్యోగ సంఘాలు జరిపినచర్చలు సఫలం కావటంపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అభినందనలు తెలిపారు. ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంతో చర్చలు జరిపి, రెండు డి.ఏ. లను ఇచ్చే విధంగా సంఘాలు చేశాయని పిఆర్‌సి,ఐఆర్ 30 ఇచ్చేవరకు ఒకవైపు సంప్రదింపులు జరుపుతూనే,సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎస్టీయు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ ఎన్.బి.సుభాని, జిల్లా మహిళా కన్వీనర్ షేక్ ఆదంబీ, మువ్వా వీర జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగరాజు, కర్లపాలెం మండల అధ్యక్షులు వై. గుడేరంకయ్య, ప్రధాన కార్యదర్శి ఓ. శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శి బి. సుబ్బారావు, సీనియర్ నాయకులు షేక్ రహంతుల్లా, సయ్యద్ జమీర్, ఎ.సంగీత బాబు, ఎస్. ఏసుదాసు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# ఈ-పంటను నమోదు చేయించుకోవాలి

**కొల్లిపర, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని రైతులు ఈ-పంటను నమోదు చేయించుకోవాలని కొల్లిపర మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి కోరారు.మంగళవారం మండలంలోని దంతలూరు,మున్నంగి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఖరీఫ్ సాగుపై తగిన సలహాలు,సూచనలను రైతులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మద్దతు



ధర,పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందాలంటే ఈ-పంటను నమోదు చేయించుకోవాలన్నారు.పంటల వివరాలను రైతు సేవా కేంద్రాలలో నమోదు చేయించుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని తెలిపారు.ఎల్‌నినో ప్రభావం వలన పంటలకు తెగుళ్ళు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారుల సూచనల ప్రకారం నివారించుకోవాలన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చర్మకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

**కొల్లిపర, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** చర్మకారులకు,డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులిచ్చి పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని చర్మకార సేవా సంఘం మండల అధ్యక్షుడు పందిపాటి అశోక్‌కుమార్ కోరారు.మంగళవారం కొల్లిపర తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో చర్మకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం చర్మకారులు,డప్పు కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలన్నారు.ఈ వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నందున ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.అనంతరం తహశీల్దార్ సిద్ధార్థకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో చర్మకార సేవా సంఘం ఉపాధ్యక్షుడు సిద్దెల కోటేశ్వరరావు,కార్యదర్శి పందిపాటి ఏసురత్నం,సేవా సంఘం నాయకులు మున్నంగి దావీదు,శామ్యూల్



# బాపట్ల గ్రామీణ ప్రాంతాలకూ శక్తి టీమ్ సేవలు

బాపట్ల,సెప్టెంబర్08,ప్రభాతవార్త.ప్రతినిధి: మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రతే ధ్యేయంగా శక్తి టీమ్ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించనున్నట్లు సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్ తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీఉమామహేశ్వర్ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని శక్తి బృందాలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ ఇప్పటివరకు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన శక్తి టీమ్ సేవలను ఇకపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెస్తున్నామన్నారు. జిల్లాలోని 4 శక్తి బృందాలు పనిచేస్తున్నాయని, వీటిని మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ ఎస్. సుబ్బారావు పర్యవేక్షిస్తుండగా, ఒక్కో బృందానికి ఎస్ఐ స్థాయి అధికారి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారన్నారు.

ప్రధాన మార్గదర్శకాలు: విద్యార్థుల్లో చైతన్యం: పాఠశాల విద్యార్థులకు"గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించడంతో పాటు, కళాశాల విద్యార్థినుల మొబైళ్లలో తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయించాలన్నారు.వృద్ధులకు రక్షణ: గ్రామీణ ప్రాంతాల్లో ఒంటరిగా ఉండే మహిళలకు యాప్ వినియోగం, వృద్ధులకు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, హెల్మెట్ ధారణ ఆవశ్యకతపై స్పష్టమైన స్పృహ కలిగి ఉండాలన్నారు.విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాలు లేదా ఆపదలో ఉన్నవారిని చూస్తే తక్షణమే స్పందించి సహాయం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. సుబ్బారావు, ఎస్ఐ చెన్నకేశవులు, ఉమెన్ ఎస్ఐ చంద్రావతి మరియు శక్తి టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి

**గుంటూరు విద్య సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష పెదకాకాని మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబూరు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నంబూరు, మండల ప్రాథమిక పాఠశాల నంబూరు లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను, ఎఫ్ ఏ వన్ పరీక్షల లో వచ్చిన మార్కుల తీరును, చూచిరాత పుస్తకాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల తెరిచినప్పటి నుండి ఇప్పటివరకు పాఠశాలలు హాజరుకాని విద్యార్థుల వివరాలను తెలపాలని, పాఠశాలలో డ్రాప్ అవుట్ అయిన పిల్లలు ఎక్కడ ఉన్నారో తెలుసుకోవాలని, విద్యార్థులకు వారి తరగతులకు తగ్గ సామర్థ్యాలు కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలు అంటే నమ్మకం ఏర్పడే విధంగా ప్రధానోపాధ్యాయులు మరో ఉపాధ్యాయులు కృషి చేయాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం విద్యార్థులందరూ భుజించేవిధంగా తల్లిదండ్రులలో చైతన్యం తీసుకురావాలని, భోజన నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడవద్దు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# జెఎంజె కళాశాల అధ్యాపకురాలు ఉమాశ్రీ పదవీ విరమణ సన్మానం

**తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** మూడు దశాబ్దాలకు పైగా విద్యార్థులకు బోధిస్తూ, వారి ప్రతిభను వెలికితీస్తూ సాగిన అధ్యాపకురాలి సేవలకు జెఎంజె మహిళా కళాశాల ఆత్మీయంగా వీడ్కోలు పలికింది. స్థానిక సుల్తానాబాద్‌లోని జెఎంజె మహిళా కళాశాలలో




జంతుశాస్త్ర విభాగ అధ్యాపకురాలు దాసరి ఉమాశ్రీ పదవీ విరమణ సందర్భంగా సోమవారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఉమాశ్రీ 1988లో విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాలలో జువాలజీ లెక్చరర్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. 34 ఏళ్ల పాటు బోధనా రంగంలో సేవలందించి, జంతుశాస్త్ర విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. కళాశాల సాంస్కృతిక సమన్వయకర్తగా యువజనోత్సవాలు, సాంస్కృతిక పోటీలకు విద్యార్థినులకు శిక్షణ ఇచ్చి, పలు విశ్వవిద్యాలయ స్థాయి, జాతీయ పోటీల్లో అవార్డులు సాధించడంలో కీలకపాత్ర పోషించారు. ఆమె నేతృత్వంలో విద్యార్థినులు అమెరికాలోని డెట్రాయిట్‌లో జరిగిన తానా సభలో సాంస్కృతిక ప్రదర్శన ఇవ్వడం విశేషం. తదుపరి జెఎంజె కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకురాలిగా సేవలందిస్తూ విద్యార్థుల కోసం పలు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల నాక్ సలహాదారుగా 18 నెలలు విశిష్ట సేవలందించారు. ఆగస్టు 31న ఎయిడెడ్ అధ్యాపకురాలిగా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ శాంత, వైస్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ రోజ్లీ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉమాశ్రీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆమె ఓర్పు, బాధ్యత, చిరునవ్వుతో పనిచేసే తీరును పలువురు కొనియాడారు. ఉమాశ్రీ మాట్లాడుతూ.. తన బోధనా ప్రస్థానంలో జెఎంజె కళాశాలతో ఏర్పడిన అనుబంధం ఎప్పటికీ గుర్తుండిపోతుందని భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్8(ప్రభాతవార్త):** పురపాలక సంఘ పరిధిలోని 29వ వార్డులో, మార్కెట్ యార్డ్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అన్న క్యాంటీన్‌లో నెలకొన్న నీటి సమస్యను పరిశీలించి, సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. క్యాంటీన్ ను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బంది సమయపాలన పాటించాలని క్యాంటీన్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.



# విద్యాసంస్థల పరిధిలోని పొగాకు ఉత్పత్తుల విక్రేతలకు జరిమాన

**తెనాలి సెప్టెంబర్8(ప్రభాతవార్త):** ఈగల్ మరియు గుంటూరు తెనాలి పోలీసులచే సంయుక్తంగా విద్యాసంస్థల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుని జరిమానా విధించారు. మంగళవారం తెనాలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవి చౌక్ సెంటర్‌లో గల శ్రీ చైతన్య కళాశాల మరియు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పరిధిలో 500 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు నిషేధితచట్టం నిబంధనల అమలులో భాగంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. విద్యాసంస్థల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయం నిషేధించబడిన నేపథ్యంలో, నిబంధనలను ఉల్లంఘిస్తూ పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న 5 బడ్డీ కొట్లపై 5 కేసులు నమోదు చేసి, మొత్తం రూ.1,000 జరిమానా విధించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు నిరంతరం తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి వన్‌టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్, గుంటూరు ఈగల్ టీమ్ ఆర్ఎస్సై ఎం.సునీల్ బాబు మరియు ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధిపై ఆశా కార్యకర్తలకు శిక్షణ తరగతులు

**తెనాలి సెప్టెంబర్8(ప్రభాతవార్త):** తెనాలి మండలం సంఘం జాగర్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తలకు సెప్టెంబర్ 11వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమమును గురించి లెప్రా సొసైటీ వారిచే శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా లేప్రా సొసైటీ ప్రాజెక్ట్ అసోసియేట్ అబ్దుల్ వహీద్ భాష మాట్లాడుతూ కుష్టు వ్యాధి గుర్తింపు అంగవైకల్యం నివారణ అనే అంశంపై వివరించడం జరిగిందన్నారు 11వ తేదీ నుండి నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ షేక్ హనీఫ్ మాట్లాడుతూ సర్వే సమయంలో ప్రతి వ్యక్తిని పరీక్షించి కుష్టువ్యాధి అని అనుమానం ఉన్నచో వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పంపించి చికిత్స చేయించాలన్నారు ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ యూనిట్ ఆఫీసర్ అందె బాలచంద్రమోళి, డిపిఎంఓ హుస్సేన్ ,లేప్రా సొసైటీ ఓ ఆర్ డబ్ల్యూ సాతిరి రమణయ్య ,సిహెచ్ఓ ,పీహెచ్ఎన్ ఆంథోనీ చిన్నారి రోజీ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ చెరుకూరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




# చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం

**మార్కాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలని మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రత, సమష్టి భావనను పెంపొందించడంతో పాటు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని అన్నారు. మార్కాపురం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను కలెక్టర్ విజయ సునీత మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మార్కాపురం వేదిక కావడం సంతోషకరమన్నారు. ఇటువంటి పోటీల నిర్వహణతో స్థానిక విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు పట్టణంలో క్రీడా వాతావరణం మరింత బలోపేతమవుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా క్రీడాకారుల వసతి, భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధితులకు ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, పోటీలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్రీడా నియమ నిబంధనలను పాటిస్తూ పోటీలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల పీడీలు, క్రీడా నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**- చిన్నారికట్ల జంక్షన్‌లో రేడియం హెచ్చరిక పెయింటింగ్ ఎస్సై శ్రీకాంత్**

**కొనకనమిట్ల, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్తగా మండల పరిధిలోని జంక్షన్‌ల వద్ద రోడ్డుపై హెచ్చరికను వాహనదారులకు కనిపించే విధంగా రేడియం పెయింటింగ్ తో రాయించారు. మార్కాపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ఎస్సై శ్రీకాంత్ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చిన్నారికట్ల జంక్షన్ వద్ద, దొనకొండ రోడ్డు, కనిగిరి రోడ్లలో వాహనదారులకు అవగాహన కల్పించారు. జంక్షన్ సమీపిస్తుండటంతో ముందు జంక్షన్ ఉన్నది నిదానంగా వెళ్లండి' అనే హెచ్చరికను రోడ్డుపై రేడియం పెయింటింగ్ తో వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా పెయింటింగ్ వేయించారు. రాత్రి వేళల్లో సైతం వాహనదారులకు కనిపించేలా ఈ రేడియం పెయింటింగ్ ఉపయోగపడుతుందని, వాహనదారులు నిదానంగా వెళ్లి ప్రమాదాలను నివారించాలని ఎస్సై శ్రీకాంత్ సూచించారు. వీరితో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**పామూరు, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పామూరు మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రజలంతా అక్షరాస్యులు అయితేనే నవ సమాజం ఏర్పడగలద ని జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి పి వెంకటేశ్వర రావు తెలిపారు. యూనిస్కో ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన ఈ కార్యక్రమం ప్రపంచం అంత పండుగల నిర్వహించడం జరుగుతుందఅన్నారు. మన జిల్లాలో ఈ సంవత్సరం అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా 70వేల పొదుపు మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం అక్షరాస్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రభాకరరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ ఎస్కే హాజరత్ అలీ, ఎంఈఓ కరుణకుమారి, ఏపీవో అశోక్, మాల్యాద్రి, పర్యవేక్షకులు నరాల వెంకటరెడ్డి, వీఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు

# ప్రతిభ చాటిన ముగ్గురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**- విద్యార్థులల్లో స్ఫూర్తి నింపి అభినందించిన యంఈఓ ఆంజనేయులు**

**=యర్రగొండపాలెంరూరల్, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్లో విద్యపట్ల ఆసక్తి పెంపొందించి ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఒక చిన్న ప్రయత్నం విశేష ఫలితాలను అందించింది. మండలంలో మురారి పల్లి యర్రగొండపాలెం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఎఫ్ ఏ-1 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు గోల్డ్ మెడల్స్ తో అభినందించారు. మురారిపల్లి, కేజీబీవీ, అంబేద్కర్ నగర్ పాఠశాలలను సందర్శించిన ఆయన టాపర్లను గోల్డ్ మెడల్స్ తో సత్కరించి అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. మురారిపల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని యశస్విని, కేజీబీవీలో 10వ తరగతి విద్యార్థిని శైలు, అంబేద్కర్ నగర్ పాఠశాలలో 3వ తరగతి విద్యార్థి రోహన్ ఎఫ్ ఏ-1లో అత్యుత్తమ మార్కులు సాధించినందుకు ఆయన వారికి అభినందనలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన ప్రతి ఒక్క విద్యార్థులు కూడా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎఫ్ ఏ-1 ఫలితాలను విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు ఉపయోగించుకోవాలని, అదేవిధంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ ఏ-1 మార్కులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

# ఏఎన్‌యులో ప్రిన్సిపాల్ సంతకం ఫోర్జరీ

**- నాలుగు నెలలుగా ఇదేతీరు..!**

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు8, ప్రభాతవార్త:** ఆహా ఇదేదో బాగుందే.. ఒక్క సంతకంతో వర్సిటీకి రాకుండానే నెలల తరబడి వేతనం పొందవచ్చు..అని నిరూపించాడు ఒ ఉద్యోగి. ఇతని ఆలోచన ఎలా ఉందంటే కింది స్థాయి ఉద్యోగుల సంతకాలు పట్టించుకుంటారనుకుని గుట్టుచప్పుడు కాకుండా ఏకంగా ప్రిన్సిపాల్ సంతకాన్నే ఫోర్జరీ చేసేశాడు ఆ ఉద్యోగి. ఏఎన్‌యులో డైలీవేజ్ ఉద్యోగి ఒకరు విధులకు రాకుండ వేతనాలు పొందడం జరిగిందని తెలిసింది. ఆ ఉద్యోగి విధులకు రావడం లేదని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు. అతను రాకపోవడం లేదుకాబట్టి తమకు వర్క్ చేసేందుకు మరొక ఉద్యోగిని ఇవ్వాలని కోరారు. ఉన్నతాధికారులు ఆ ఉద్యోగి వివరాలు పరిశీలించగా తను అప్పటికే వేతనం పొందేందుకు శాలరీ బిల్లు పెట్టడంతో అసలు విషయం బయటపడింది. దీంతో సంబందిత అధికారులు విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. అధికారులు శాలరీ బిల్లుపై ఆరా తీసి పిర్యాదుచేసిన సంబందిత ప్రిన్సిపాల్‌కు సమాచారం అందించారు. విధులకు రావడంలేదన్న ఉద్యోగికి వేతనం చెల్లించాలని మీరే ఫార్వార్డ్ చేసినట్లు రికార్డులు ఉన్నాయని ఆశాఖ అధికారులు అనడంతో ఆయన నేను ఏవిధంగాను ఫార్వార్డ్ చేయలేదని, శాలరీ బిల్లులో ఉన్న సంతకం నాది కాదని, నా సంతకం సంబందిత ఉద్యోగి ఫోర్జరీ చేశారని చెప్పడంతో అధికారులు ఖంగుతిన్నారు. విధులకు హాజరుకాని ఉద్యోగికి నెలలుగా వేతనాలు చెల్లించడంపై ఆరా తీశారు. ప్రిన్సిపాల్ సంతకాన్ని ఫోర్జరీ చేశారని నిర్ధారించుకున్నారు. విధులకు హాజరుకాని ఉద్యోగి ఎలా వేతనాలు పొందుతాడు. ప్రిన్సిపాల్ సంతకం ఇప్పుడే చేశాడా లేక గతంలో కూడా అనే విషయంపై అధికారులు విచారణ చేస్తున్నారు. ఆగస్ట్ నెలకు సంబందించి వేతనాలకు అప్పటికే చెక్కును బ్యాంకుకు పంపడంతో బ్యాంకు అధికారులతో మాట్లాడి చెక్కును వెనక్కి తీసుకున్నట్లు తెలిసింది. ప్రిన్సిపాల్ సంతకం ఫోర్జరీ చేసిన ఉద్యోగికి వేతనం నిలిపివేసి మంగళవారం వేతనాల చెక్కును బ్యాంకుకు పంపాలని అధికారులు ఆదేశించారు. విధులకు హాజరుకాకుండా ప్రిన్సిపాల్ సంతకం ఫోర్జరీ చేసిన ఉద్యోగి వివరాలను మాత్రం గోప్యంగా ఉంచడం గమనార్హం.




# టాలెంట్ ఎవరి సొత్తూ కాదు: బోయపాటి

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు8, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని దానిని ఒడిసిపట్టుకున్నప్పుడే మీలోని శక్తి మీకు తెలుస్తుందని ప్రముఖ సినీ దర్శకులు బోయపాటి శ్రీను అన్నారు. ఏఎన్‌యు స్వర్ణోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం నిర్వహించిన మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి బోయపాటి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి




ఆయన మాట్లాడుతూ 50ఏళ్ళ స్వర్ణోత్సవ బ్యాచ్‌లో చదువుతున్న వారంతా చాలా అదృష్టవంతులుగా పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కొత్తకొత్త నైపుణ్యాలు నేర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలవైపు పయనించాలని సూచించారు. అవసరం మేరకే సెల్‌ఫోన్ వినియోగం ఉండాలన్నారు. నేను మాట్లాడేటప్పుడు మీ చెవులు మాత్రమే పనిచేయాలనే డైలాగ్ చెప్పి విద్యార్థులను ఉత్తేజ పరిచారు. వీసి గంగాధరరావు, రెక్టార్ శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, వివిద కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్‌కుమార్, సురేష్‌కుమార్, లింగరాజులు మాట్లాడారు. తేజోమూర్తి, నిరుపమ, ఇసి మెంబర్లు మురళీమోహన్, త్రిమూర్తిరావు, కోఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.

**అలరించిన మ్యూజికల్ ఈవెనింగ్**

ఆటలు.. పాటలు... డాన్స్‌లు..మధ్య సందడిగా ఏఎన్‌యులో సంగీత విభావరి జరిగింది. 50ఏళ్ళ స్వర్ణోత్సవాల్లో భాగంగా మంగళవారం కల్చరల్ ఈవెంట్‌లో నిర్వహించిన మ్యూజికల్ నైట్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాటలతో చక్కని డాన్స్‌లతో క్రీడా ప్రాంగణం కళకళలాడింది. అనంతరం సూర్య కార్తీక్, శ్రీలత బృందంచే సంగీత విభావరి నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# 108 కిలోల గంధంతో అమ్మవార్లకు విశేషాభిషేకార్చన

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో వ్యవస్థాపకులు,ప్రధాన పూజారి మర్రిపాటి ప్రసాద్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో జరుగుతున్న కోటికుంకుమార్చనలో భాగంగా శ్రావణ మాస చివరి మంగళవారం ఉదయం సువాసినులచే భక్తిశ్రద్ధలతో మంగళగౌరీ వ్రతం కుంకుమార్చనలు జరిగాయి. శ్రీచక్ర మేరుకు అభిషేక విశేషార్చన అనంతరం శ్రీఆదిలక్ష్మీ అమ్మవారికి 108కిలోల గంధంతో విశేష అభిషేకార్చన కనుల పండువగా జరిగింది. ఏకహారతి, నక్షత్రహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ చివరి శుక్రవారం అమావాస్య నాడు శాంతిహోమం, లక్ష గాజుల పూజతో శ్రావణ మాస పూజలు ముగుస్తాయని తెలిపారు.



# 20న రామో విగ్రహవాన్ ధర్మ: అశంపై ప్రవచనం

**పొన్నూరు, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** ప్రతిమాసం వాణీదరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బ్రాహ్మణబజారులోని శ్రీ గాయత్రీ మందిరం-శంకరమఠంలో ఈ నెల 20వ తేదీ సాయంత్రం 6.30గంటలకు ప్రవచన కార్యక్రమం జరుగుతుందని ప్రతిమాసం వాణీదరహాసం సంస్థ అధ్యక్షుడు నాగలింగం హరిహరపంత్ తెలిపారు. బాపట్ల జిల్లా, వేటపాలెం గ్రామానికి చెందిన హనుమదుపాసకులు, సంస్కృతాంధ్ర భాషా పండితులు అన్నదానం చిదంబర శాస్త్రిచే రామో విగ్రహవాన్ ధర్మ: అనే అంశంపై ప్రవచనం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి కార్యక్రమానికి హాజరై ప్రవచనాన్ని విజయవంతం చేయాలని కోరారు. సాహిత్యాభిమానులు, భాషాపండితులు, సాహితీ వేత్తలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రవచనాన్ని తిలకించాలని హరిహరపంత్ కోరారు.

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దుకాణదారుడుపై హత్యాయత్నం కేసులో ఐదుగురు అరెస్టు

**తెనాలి సెప్టెంబర్8(ప్రభాతవార్త):** ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దుకాణదారుడైన దర్శి శివ సాయి ఫణి కుమార్ తెనాలి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న బస్టాండ్ కాంప్లెక్స్ షాపులలో షాపు అద్దెకు తీసుకొని గత నాలుగు సంవత్సరముల నుండి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతుండగా, సెప్టెంబర్ 5వ తేదీ శనివారం రాత్రి సుమారు 9:45 గంటలకు ఫిర్యాది పార్సెల్ ఇవ్వటానికి బయటకు వెళ్ళగా, తన దుకాణంలో పనిచేయు వంట మాస్టర్ తో తెనాలి ఐతానగర్ కు చెందిన తెనాలి పున్నారావు, తెనాలి నరేష్ లు డబ్బుల విషయములో గొడవ పెట్టుకున్నారు. ఐతే నరేష్ ఫోన్ చేసి వాళ్ళ బంధువులు మరియు స్నేహితులను పిలవగా, వారు వచ్చి అందరూ కలసి ఫణి కుమార్ ను అక్కడ ఉన్న ఇనుప బాండీ, స్టీల్ కాడ, మరియు డ్రింక్ సీసాలు మరియు అక్కడ ఏది దొరికితే ఆ వస్తువుపై తీసుకుని ఫిర్యాది ని విచక్షణా రాహిత్యం గా దాడి చేయగా తలకు పైన మరియు శరీరానికి బలమైన గాయాలు అయ్యాయి. ఫణి కుమార్ తీవ్రమైన గాయాలతో తెనాలి గవర్నమెంట్ హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ కొరకు జాయిన్ అయ్యి పోలీస్ వారికి ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు, తెనాలి 2 టౌన్ పోలీసు స్టేషన్ నందు వారిపై అటెంప్ట్ టు మర్డర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరిగినదని, నిందితులలో ఒక వ్యక్తి పారారిలో ఉన్నారని టూ టౌన్ పోలీసులు తెలిపారు. ఈ కేసులో అరెస్ట్ ఐన ముద్దాయిలు ఐతానగర్ చెందిన తెనాలి పున్నారావు, తెనాలి నరేష్ , తెనాలి సురేష్ , కొండముది యలమందరాజు , తెనాలి హర్షవర్ధన్ లను అరెస్ట్ చేయగా, ఆరో నిందితుడు పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. ముద్దాయిలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వుల మేరకు, డీఎస్పీ జనార్ధన రావు పర్యవేక్షణలో, టూ టౌన్ సీఐ డీ.రవీంద్ర బాబు, ఎస్సై పి.సురేష్, సిబ్బంది ఆధ్వర్యంలో ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగినదని టూ టౌన్ పోలీసులు తెలిపారు.



# రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ

**రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**మార్కాపురం టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని ఏకలవ్య కాలనీ గల రేషన్ షాపును ఏపీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. షాప్ నంబర్-33లో గల రేషన్ బియ్యం నిల్వల్లో తేడా వుండడంతో గుర్తింపు రికార్డులు-నిల్వలకు పొంతన లేకపోవడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ డీలర్‌పై కేసు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీస్తుండాలని, అక్రమాలకు పాల్పడిన డీలర్లపై చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల అధికారికి సూచించారు. రేషన్ బియ్యం అక్రమాలకు పాలనపడితే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# శక్తి యాప్‌పై అవగాహన అవసరం

**చీరాల, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** చీరాలలోని ఏపీటీడబ్ల్యూఆర్ గర్ల్స్ స్కూల్ నందు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమం డీఎస్పీ మొయిన్ సూచనలతో సీఐ సోమశేఖర్ పర్యవేక్షణలో ఎస్సై రాజ్యలక్ష్మీ, సబ్ డివిజన్ శక్తి బృందం వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్యలక్ష్మీ విద్యార్థినీలతో మాట్లాడారు. శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు, మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియాలో ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్తూనే ఏమైనా సమస్య వచ్చినప్పుడు హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112, 181,1091,1098 కు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం మానుకోవాలి

**మార్కాపురం టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** డీఎస్సీ నియామకాలపై వైసీపీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ నిరుద్యోగ అభ్యర్థులను గందరగోళానికి గురిచేస్తోందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వంపై బురదజల్లే ఉద్దేశంతో డీఎస్సీ ప్రక్రియపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. డీఎస్సీ నియామక ప్రక్రియను ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో నిర్వహించిందని ఆయన తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేసేందుకు గ్రీవెన్స్ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం ఫిర్యాదులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం, అర్హతకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా పకడ్బందీగా వెరిఫికేషన్ చేసి, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే మెరిట్ జాబితాను ప్రకటించిన విషయాన్ని నొక్కి చెప్పారు.. నియామక ప్రక్రియలో ఎక్కడైనా తప్పిదాలు ఉంటే ఆధారాలతో సహా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని, అంతేకానీ నిరాధార ఆరోపణలు చేసి నిరుద్యోగ యువతలో అనుమానాలు సృష్టించడం మానుకోవాలని డా. ఏలూరి సూచించారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయకుండా, డీఎస్సీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టిన నియామక ప్రక్రియకు నిరుద్యోగులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# అక్షరాస్యతే సమాజాభివృద్ధికి మూలం

**రాచర్ల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** అక్షరాస్యతే సమాజాభివృద్ధికి మూలమని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాగులూరి శ్రీకాంత్ అన్నారు. రాచర్ల ఆదర్శ పాఠశాలలో మంగళవారం గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ పి మురళి అధ్యక్షతన జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరం ఒక ఆయుధం లాంటిదని, అక్షరాస్యత ప్రాముఖ్యత విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. నిరక్షరాస్యత నిర్మూలనే జాతీయ అక్షరాస్యత దినోత్సవ ముఖ్య ఉద్దేశమన్నారు చదవడం, రాయడం మాత్రమే అక్షరాస్యత కాదని, చదివింది అర్థం చేసుకుని జీవితంలో అన్వయించుకోవడమే నిజమైన అక్షరాస్యత అన్నారు. ప్రతి ఒక్కరు చదవాలి ఎదగాలి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

MN 10 final:MN 10 final 01/01/2001 11:04 Page 1



# రాయితీపై అపరాల విత్తనాలు పంపిణీకి సిద్ధం

## -మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు

పొన్నూరు, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరిపంట వేయని భూముల్లో అపరాల సాగు చేపట్టేందుకు ప్రభుత్వం రాయితీపై విత్తనాలను సరఫరా చేస్తుందని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పొన్నూరు పట్టణ, నిడుబ్రోలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున వరిపైరులో ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. ఎకరాకు 50కిలోల డిఏపి, 25కిలోల యూరియా మొదటి దఫా వాడాలన్నారు. వరినాటిన, వెదసాగు చేపట్టిన భూములలో ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఎపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలన్నారు. మీ దగ్గర్లోని రైతు సేవా కేంద్రానికి ఆధార్‌కార్డు, పాసుపుస్తకం, ఆండ్రాయిడ్ ఫోను



తీసుకొని వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, ఏఈఓ టి.దివ్యశ్రీ, ఎంపీఈఓలు రేష్మ, సింహాద్రి సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

# పక్కా ఇళ్ళ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు



**పొన్నూరు, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పట్టణ పేద, మధ్య తరగతి కుటుంబాలకు పక్కా ఇళ్ళను అందించడమే లక్ష్యంగా డిమాండ్ సర్వే ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు పీఎం ఆవాస్ యోజన 2.0పథకానికి అర్హులైన లబ్దిదారుల ఎంపికకు సర్వే చేయించడం జరిగిందన్నారు. ఎక్కడా సొంత ఇల్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు, దరఖాస్తుదారులు తమ ఆధార్,కుటుంబ వివరాలు, ఇతర పత్రాలతో స్వర్ణ వార్డు సచివాలయాలలో నమోదు చేసుకోవచ్చన్నారు. గతంలో హౌసింగ్ పథకం కింద లబ్ది పొందిన వారు అర్హులు కారని చెప్పారు. డిమాండ్ సర్వే దరఖాస్తులను వార్డు డేటా ప్రాసెసింగ్ కార్యదర్శి వద్ద ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం ద్వారా వెబ్ సైట్ కానీ, అధికారిక వెబ్‌సైట్‌లో స్వయంగా అందించవచ్చన్నారు. పురపాలక సంఘ పరిధిలో అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రమేష్‌బాబు కోరారు.

# ఈదురు గాలులకు విరిగిపడిన వృక్షాలు

## వాహనాల రాకపోకలకు అంతరాయం



**పొన్నూరు, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు, వీస్తున్న ఈదురు గాలులకు మహా వృక్షాలు నేలకొరుగుతున్నాయి. పొన్నూరు-ఇంటూరు-చెరుకుపల్లి రోడ్డులో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు గాలులకు విరిగి రోడ్డుపై పడిపోవడంతో ఆ మార్గంలో కొద్దిసేపు ట్రాఫిక్ ఆగిపోయింది. ఈ విషయం ముందే తెలుసుకున్న పలువురు వేరే మార్గం ద్వారా తమ ప్రయాణాన్ని కొనసాగించారు. వర్షాకాలం సమీపించినా ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ప్రజలకు ఉపశమనాన్ని కలిగించాయి. రైతులు కూడా వర్షం కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూశారు. ఈ ఏడాది వ్యవసాయం చేయడం కష్టమేనని నిట్టూర్చారు. ఈ నేపథ్యంలో ఈ వర్షం రైతుల్లో కూడా ఆనందాన్ని నింపిందనే చెప్పాలి. రైతులు ఇక వ్యవసాయ పనులను ప్రారంభించే అవకాశాలున్నాయి. ఏది ఏమైనా వర్షం కోసం పడిగాపులు కాసిన రైతులకు, ప్రజలకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఆనందాన్ని నింపాయనే చెప్పాలి.

# వల్లంశెట్టికి పలువురు నాయకులు అభినందన

**పొన్నూరు, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** జనసేన పార్టీ తరపున స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కమిటీలో పొన్నూరు నియోజకవర్గం నుంచి పట్టణానికి చెందిన వల్లంశెట్టి శ్రీధర్‌కు స్థానం కల్పించడంతో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. వల్లంశెట్టి శ్రీధర్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా కూడా కొనసాగుతున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం, పార్టీ బలోపేతానికి కృషి చేస్తుండడంతో, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కమిటీలోకి తీసుకున్నట్లు పలువురు నాయకులు చెప్తున్నారు. కమిటీలో స్థానం కల్పించిన నేపథ్యంలో వల్లంశెట్టి శ్రీధర్‌ను పలువురు నాయకులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యన్నం నాయుడు, యరసాని నాగభూషణం, షేక్ కరీముల్లా, మాదాసు అప్పారావు, షేక్ ఆలీ, సురేష్, నారాయణరావు తదితరులున్నారు.



# ఎన్‌టీఆర్ భరోసా కొత్త పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

## 16వ తేదీలోపు సచివాలయాల్లో నమోదు చేసుకోవాలి

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గ్రామాల్లో అర్హులైన ప్రజలకు ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పథకం కింద కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినట్లు ఎంపీడీవో ఎలీషా బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు అన్ని రకాల కొత్త పింఛన్ల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వృద్ధాప్య, వితంతువు, చేనేత, వికలాంగులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, మత్స్యకారులు, కల్లుగీత కార్మికులు, చర్మకారులు, ట్రాన్స్‌జెండర్ కేటగిరీలకు చెందిన అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తుదారులు ఆధార్, రైస్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం,



కుల ధ్రువీకరణ పత్రంతో పాటు సంబంధిత పింఛను కేటగిరీకి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని వివరించారు. అర్హులు వారు తమ పరిధిలోని వార్డు సచివాలయంలో స్వర్ణ వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ (డబ్ల్యూడీఎస్)ను సంప్రదించి ఈ నెల 16వ తేదీలోపు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. వృద్ధాప్యం పెన్షన్ కు 60 సంవత్సరాలు పూర్తయి ఉండాలని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వితంతు పెన్షన్లకు భర్త మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అన్నారు. ఒంటరి మహిళ పెన్షన్ కోసం ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయినా మొబైల్ నెంబర్, రేషన్ కార్డు, కులం, ఆదాయం ధృవ పత్రాలు, కోర్టు ద్వారా పొందిన విడాకుల పత్రం అవసరం అన్నారు. వికలాంగులకు పైన పేర్కొన్న ఐదు ధృవపత్రాలతో పాటు సదరం సర్టిఫికెట్ అర్జీతో జత చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీఐ టి.బాలకృష్ణ

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి మరియు గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్ సింగిల్ విండో విధానం ద్వారా సత్వర అనుమతులు మంజూరు చేస్తున్నట్లు వట్టిచెరుకూరు సిఐ తాటికొండ బాలకృష్ణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ తన కార్యాలయంలో ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ..మతసామరస్యం మరియు శాంతి భద్రతల పరిరక్షణకు తాము ప్రథమ ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వివిధ ప్రభుత్వ శాఖల చుట్టూ తిరిగే పనిలేకుండా పోలీస్, అగ్నిమాపక, పంచాయితీ, విద్యుత్, రెవెన్యూ విభాగాల అనుమతులను ఆన్‌లైన్ ద్వారా సులభంగా పొందవచ్చని వివరించారు.



నిర్వాహకులు ముందుగానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని సంబంధిత శాఖల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.బాధ్యతాయుతంగా వ్యవహరించి అధికారులకు పూర్తిసహకారం అందించాలని కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి మండపాన్ని పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, రహదారికి ఉన్న దూరం, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు, అత్యవసర వాహనాలకు అవకాశం, విద్యుత్ వైరింగ్ మరియు అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇస్తారని స్పష్టం చేశారు. ముఖ్యంగా అగ్నిమాపాక, విద్యుత్ భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. మండపాల వద్ద నాణ్యమైన విద్యుత్ వైరింగ్, సురక్షితమైన జనరేటర్ల ఏర్పాట్లు ఉండాలని, పై విషయాలలో నిర్వాహకులు ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సేఫ్టీ పరికరాలు, సిలిండర్లు అందుబాటులో ఉంచడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షితంగా బయటకు తరలించేలా తగిన దారులు ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. పండగ సందర్భంగా సాధారణ ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని, ప్రధాన రహదారులు, కూడళ్ళు, ఆసుపత్రులు, పాఠశాలలు, మార్కెట్ల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు. వినాయక నిమజ్జన ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రదేశాలు, ఊరేగింపు తేదీ, సమయం తదితర వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని వెల్లడించారు. నిమజ్జన సమయంలో భద్రత, బారికేడింగ్, లైటింగ్, అత్యవసర సేవలకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. గణేష్ మండపాలు, రద్దీ ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలు మరియు నిమజ్జన ప్రదేశాల్లో అవసరమైన మేరకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సున్నితమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీస్ నిఘా, బందోబస్తు చర్యలు చేపడతామన్నారు. ఉత్సవాల సందర్భంగా కుల, మత, సామరస్యానికి భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని, ఇతర మతాలు, వర్గాల మనోభావాలను గౌరవిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు, రెచ్చగొట్టే నినాదాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో పుకార్లు, తప్పుడు సమాచారం లేదా వివాదాలకు దారితీసే పోస్టులను ప్రచారం చేయవద్దని ప్రజలను కోరారు. ఉత్సవాల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు, స్థానిక ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సీఐ బాలకృష్ణ స్పష్టం చేశారు.

# సొంత పొలం ఉన్న రైతు విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలి

**ప్రత్తిపాడు (కాకుమాను), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** సొంత పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి వి. సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని వల్లూరు, చిన్న లింగాయపాలెం గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయా ధికారి సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ..కౌలు రైతులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షా బావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలైన మినుము, పెసర పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల వేసిన వరి పైరుకు పొటాషియం నైట్రేట్ లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున 15 రోజుల వ్యవధిలో ఒకసారి పిచికారి చేసుకోవాలన్నారు. దీనివలన ఏడు నుంచి పది రోజులు వరకు వరి పైరును బెట్ట పరిస్థితుల నుండి కాపాడుకోవచ్చని వివరించారు. సొంత పొలం ఉన్న ప్రతిఒక్క రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య ను సమీప రైతుసేవ కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ సేద్యంలో భాగంగా వరిపొలంలో నీటి ఎద్దడిని తట్టుకొనుటకుగాను ఆకులపై ప్రతి 15 రోజులకు ఒకసారి ద్రవ జీవామృతం పిచికారి చేయడం వల్ల వరిపైరు బెట్ట పరిస్థితి నుండి కాపాడుకోవచ్చన్నారు. ప్రతిసారి నీరు పెట్టేటప్పుడు సేంద్రియ ఎరువులను అందించాలి, ప్రధాన పంట వేసిన ప్రతిఒక్క రైతు తప్పనిసరిగా పంట నమోదును చేయించుకోవాలని పేర్కొన్నారు. విఎల్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ నుంచి అమలు చేసే పథకాలు, వాక్సినేషన్స్ విధానం గురించి రైతులకు వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సుప్రియ, శ్రీనాథ్ మరియు రైతులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వయోజనుల్లో నూరుశాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యం

## వయోజన విద్య ఉపసంచాలకులు ఆంజనేయులు.

**ప్రత్తిపాడు (కాకుమాను), సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** వయోజనుల్లో నూరు శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు కె. ఆంజనేయులు అన్నారు. 60వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా కాకుమాను మండల మహిళ సమాఖ్య కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో



అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉల్లాస్, అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలలోని అక్షరాస్యులుకాని మహిళలు, విబిజి రామ్ జి గ్రూపు సభ్యులలోని పురుషులు, సమాజంలో 15 సంవత్సరాలు వయస్సు పైబడి అక్షరాస్యులుకాని వయోజనులు ఎవరైనా ఈ కార్యక్రమంలో చేరవచ్చని తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 8 నుండి వచ్చే ఏడాది మార్చి నెల వరకు నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర అభ్యసన తరగతులకు హాజరై చదువుకోవాలని కోరారు. 202627 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించి, ప్రతి పది మంది చదువురాని వారికి ఒక వాలంటరీ టీచర్ ని ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. వాలంటీర్లు స్వచ్ఛందంగా బోధన చేస్తారని, అభ్యాసకులకు దగ్గరలో గల అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలలో ప్రతి రోజు సాయంత్రం గం.5ల నుండి గం.7ల వరకు తరగతులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అక్షర ఆంధ్ర యాప్ ద్వారా వీడియో పాఠాలు, పాఠ్య పుస్తకాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. మొత్తం మీద 40 గంటలు పాఠ్య పుస్తకాలు, 45 గంటలు వర్క్ బుక్ ఎక్సర్సైజులు, 15 గంటలు వీడియో పాఠాలు నేర్చుకుంటారని చెప్పారు. మార్చి నెలలో జాతీయ ఓపెన్ స్కూల్ సంస్థ నిర్వహించే పరీక్షలలో ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తించడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలో అక్షరాస్యత అభివృద్ధికి ప్రతి ఒక్కరు దోహదపడాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ.. డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లీటరసీ, ఫంక్షనల్ లీటరసీపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని స్వయం సహాయక సంఘ గ్రూపు సభ్యులను కోరారు.ఎంఈఓ కెనడి మాట్లాడుతూ.. చదువుకున్న విద్యార్థిని విద్యార్థుల సహకారంతో మండలంలో వయోజనులలో అక్షరాస్యత అభివృద్ధిని సాధిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి అక్షరాస్యత ఆవశ్యకతపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఏపిఎమ్ సురేష్ కుమార్, జిల్లా శ్రీనిధి డిపిఎం వెంకట్, వయోజన విద్య గుంటూరు డివిజన్ పర్యవేక్షకులు ఓ.నారాయణరావు, సిహెచ్ వి.చలపతిరావు, దాసరి వెంకటస్వామి, మండల సమైక్య అధ్యక్షులు వేముల అరుణ, వెలుగు సీసీలు శివయ్య, శ్రీనివాసరావు, రాములమ్మ, వివోఏలు, గ్రూపు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**ప్రత్తిపాడు (గుంటూరు రూరల్), సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన్నలగడ్డ, గొర్లవారిపాలెం గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ పాల్గొని మాట్లాడుతూ..పంటల బీమా చేయించుకున్న ప్రతిరైతు తమపంట వివరాలను సెప్టెంబర్ 15లోపు ఈక్రాప్ లో నమోదు చేయించుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురవుతున్న పత్తి పంటను కాపాడుకునేందుకు వ్యవసాయశాఖ సిఫారసుల మేరకు 2శాతం యూరియా ద్రావణం లేదా ఒక శాతం పొటాషియం నైట్రేట్ లేదా 191919 పిచికారీ చేసుకోవాలన్నారు. ప్రతిరైతు ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయించుకోవాలని తెలిపారు.ప్రతిరైతు ఏపీఏఐయంఎస్ 2.0 ఫార్మర్ యాప్ ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. సొంత భూమి కలిగిన



రైతులు ఏపీఎఫ్ఆర్ 11అంకెల ఫార్మర్ ఐడి ని ఆర్ ఎస్ కె సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని చెప్పారు. రాబోయే రబీకాలం నుంచి వ్యవసాయ శాఖకు సంబంధించిన వివిధ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ ఐడి అవసరం ఉంటుందన్నారు. ఇంకా నమోదు చేసుకోని రైతులు వెంటనే సమీప ఆర్ఎస్కే ను సంప్రదించాలని తెలిపారు.అనంతరం రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను అందజేశారు. వాటి ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ.అమూల్య, టి.ధర్మదార్షా, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి



**కొల్లివర, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని అర్హులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో విజయలక్ష్మి కోరారు.మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సచివాలయాల్లో పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైందన్నారు.దరఖాస్తుదారులు అవసరమైన డాక్యుమెంట్లను అందజేయాలని చెప్పారు.వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులు త్వరపడాలని దరఖాస్తు అందజేసిన వెంటనే రశీదు పొందాలని సూచించారు.పెన్షన్ దరఖాస్తులు అందజేసేవారు సచివాలయం సిబ్బందికి సహకరించాలని విజయలక్ష్మి కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపిడివో భార్గవ్,పరిపాలనాధికారి కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయురాలికి అంత్యక్రియలు

**తెనాలి సెప్టెంబర్8(ప్రభాతవార్త):** శ్రీ శివలింగేశ్వరస్వామి భక్తబృంద సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం నిస్సహాయ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.స్థానిక తెనాలి గాంధీ చౌక్ లోని తెనాలి పురపాలక సంఘం పేద నిరాశ్రయ ఆశ్రమం (నైట్ షెల్టర్ నందు ఏసుపోగు కరుణమ్మ అనే 80సం+ వృద్ధురాలు సోమవారం అనారోగ్య కారణంగా మరణించారు. నైట్ షెల్టర్ వారి నిర్వాహకులు అంత్యక్రియలు నిమిత్తం శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి అధ్యక్షుడు కుర్రా శ్రీను కోరగా వెంటనే స్పందించి సేవా సమితి సభ్యులను కలుపుకొని మృతదేహన్ని తమ వాహనంలో ఎక్కించితెనాలి బుర్రి పాలెం రోడ్డు లోని మహా ప్రస్థానంనకు తరలించి సాంప్రదాయ పద్ధతిలో కననం చేసారు.ఈ కార్యక్రమములో సేవా సమితీ అధ్యక్షుడు కుర్రా శ్రీను మాట్లడుతూ, గత 8 సరాల గుంటూరు పట్టణానికి చెందిన స్వామి జ్ఞానప్రసన్న పిలుపు మేరకు అన్నదానం, శవాదహనం నిర్వహస్తున్నమని నేడు తెనాలి గాంధీ చౌక్ లోని పురపాలక సంఘం పేద నిరాశ్రయ ఆశ్రమం (నైట్ షెల్టర్) నందు ఏసుపోగు కరుణమ్మ అనే 80సరాల వృద్ధురాలు నేడు అనారోగ్య కారణంగా మరణించగా నైట్ షెల్టర్ వారి నిర్వాహకులు అంత్యక్రియలు నిర్వహించమని కోరగా బుర్రిపాలెం రోడ్డులో మహా ప్రస్థానం లో తరలించి సాంప్రదాయ పద్ధతిలో కననం చేయటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో,పిన్నెల రాఘవ,సింగంపల్లి రాంబాబు,పోతురాజు,మరియు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



# హెచ్ఐవిఎయిడ్స్, నియంత్రణపై అవగాహన

**తెనాలి సెప్టెంబర్ 7(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు,గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు దిశ వారి సహకారంతో,హేపెన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, సోమవారం తెనాలి పట్టణంలోని సుల్తానాబాద్ నందు గల మార్తా ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు హెచ్ఐవి, ఎయిడ్స్ మరియు టిబి వ్యాధిగ్రస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెచ్ఐవి ఎలా వస్తుంది, ఎలా వ్యాప్తి చెందుతుంది,హెచ్ఐవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఉండాలని, సమాజంలో కలిసి జీవించాలని వివరించారు.




అంతేకాకుండా సుఖ వ్యాధుల గురించి హెచ్ఐవి ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏఆర్టి మందులు గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా చెడు వ్యసనాలకు బానిసలు అవ్వటం గురించి డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాల గురించి తెలియ పరచడమైనదని మరియు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు నివారణ గురించి ఏవైనా సందేహాలు సూచనలు తెలుసుకోవాలంటే 1097 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హేపెన్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కె. విజయలక్ష్మి,ఎం.నాగేంద్ర మరియు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేతివ్రాత పై ప్రత్యేక శిక్షణ

**తెనాలి సెప్టెంబర్7(ప్రభాతవార్త):** విద్యార్థుల్లో చక్కటి చేతివ్రాతతో పాటు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు స్థానిక సుల్తానాబాద్ జేఎంజే గ్లోబల్ స్కూల్‌లో సోమవారం ప్రత్యేక శిక్షణ



కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన చేతివ్రాత నిపుణురాలు జెన్నిఫర్ విద్యార్థులకు చేతివ్రాతను మెరుగుపర్చుకునే పలు మెలకువలను తెలియజేశారు. ఐదు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఇతర పాఠశాలల విద్యార్థులు కూడా పాల్గొనే అవకాశం కల్పించారు.జెన్నిఫర్ మాట్లాడుతూ.. చేతివ్రాతను మెరుగుపర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ పెరుగుతాయని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి సాధన చేస్తే రాతలో స్పష్టత, వేగం పెంచుకోవచ్చన్నారు. చదువుతో పాటు జీవితంలో అవసరమైన నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగవచ్చని సూచించారు. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు అంశాలను విద్యార్థులకు వివరించారు.పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ శిరీష మాట్లాడుతూ,చిన్నారులు చిన్న వయసు నుంచే చేతివ్రాతను మెరుగుపర్చుకునే మెలకువలను తెలుసుకోవడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల విద్యాభ్యాసంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలల విద్యార్థులకు కూడా శిక్షణలో పాల్గొనే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ ఎమిలీ, సిస్టర్ మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాఠశాలల ఆయాలకు వేతనాలు పెంచాలి : సీఐటీయూ డిమాండ్

**తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్8(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయా లు మరియు ,స్వీపర్ లకు బకాయి వేతనాలు చెల్లించాలని, ప్రస్తుత వేతనాలు పెంచాలని, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ లో చెల్లిస్తున్న విధంగా తమకు కూడా నెలకు ఎనిమిది వేల రూపాయలు చెల్లించాలని కోరుతూ పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం లో మున్సిపల్ కమిషనర్ కి సీఐటీయూ నాయకులు కేబి.ప్రసాద్,షేక్.హుస్సేన్ వలి , ఏపీ మున్సిపల్ స్కూల్ స్వీపర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం)తరుపున వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం ను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే.బాబు ప్రసాద్ మాట్లాడుతూ,స్కూల్ స్వీపర్స్ ఇస్తున్న అతి తక్కువ వేతనాలు కూడా బకాయి పెట్టడం సరికాదన్నారు అన్నిరకాల



నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని గత నెల కాలంలో, ధరలు 30 పెరిగాయని తెలిపారు. బెల్లం, పంచదార, బియ్యం, నూనెలు, పప్పులు ధరలు బాగా పెరిగాయి అని,ప్రస్తుత పండుగ సందర్భంగా యేమీ కోన లేని తినలేని పరిస్థితి నెలకొంది అని చెప్పారు.ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ లో మాదిరిగా ఇక్కడ కూడా నెలకు ఎనిమిది వేల రూపాయలు చెల్లించటానికి తెనాలి మున్సిపల్ కమిషనర్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్.హుస్సేన్ వలి మరియు షేక్.బేగం, రత్నం, శ్రీవల్లీ , శ్యామల, ఏ.లక్ష్మి భాయి, సామెలమ్మ , వేంకటేశ్వర మ్మ, విజయలక్ష్మి, వసంత, సత్యవతి, వరలక్ష్మి, మంగాభాయి , యల్లమ్మ,షేక్.మగ్గుబుల్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం మానుకోవాలి : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ఐదేళ్లపాటు జగన్ జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీల పేరు చెప్పి ఊరించి ఊరించి చివరకు నిరుద్యోగ యువతను ఉస్సూరుమనిపించాడు. ఏపీ యువత మేథస్సు, శక్తి సామర్థ్యాల్ని గంజాయి, మాదకద్రవ్యాలతో నీరుగార్చి, రాష్ట్ర భవిష్యత్ నే నిర్వీర్యం చేశాడు. అధికారంలో ఉండి తాను చేయలేని దాన్ని లోకేశ్ కేవలం 150 రోజుల్లో చేసి చూపించాడన్న అక్కసుతోనే జగన్.. కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నాడు. ఒక్క మెగా డీఎస్సీతో 16,400 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసి, తమను శాశ్వత రాజకీయ నిరుద్యోగులుగా మార్చాడన్న కడుపుమంటతోనే గొడ్డలిపార్టీ నేతలు లోకేశ్ ను బదనాం చేస్తున్నారు. మెగా డీఎస్సీపై వైసీపీనేతల వైఖరి కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్టుంది. అవినీతి, అనుకూల మీడియా మద్దతుతో ఆ పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వం సాధించిన డీఎస్సీ విజయాల్ని కావాలనే వక్రీకరిస్తున్నారు. మొత్తం దేశమే గర్వించేలా, ఇతర రాష్ట్రాలకు ప్రామాణికంగా నిలిచేలా మెగా డీఎస్సీని విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన పనితీరు, నాయకత్వపటిమపై రాష్ట్ర యువతలో మరీ ముఖ్యంగా నిరుద్యోగుల్లో తిరుగులేని నమ్మకం ఏర్పడింది. జెన్ జీ దృష్టిలో హీరోగా మారిన లోకేశ్ ఇమేజ్ ను డామేజ్ చేయాలన్న దుర్బుద్ధితోనే జగన్ ముఠా డీఎస్సీపై రోజుకో కట్టుకథ అల్లుతోంది. ఐదేళ్లపాటు అవినీతి, అక్రమాల ఆటల్లో విజేతలుగా నిలిచిన వారు.. క్రీడాకోటా నిబంధనల్ని తప్పుపట్టడం హాస్యాస్పదంగా ఉంది. అధికారులు, డీఎస్సీ విజేతలు ఆధారాలతో సహా వాస్తవాల్ని కళ్లకు కట్టినట్టు వివరిస్తున్నా వైసీపీనేతల వక్రబుద్ధి మారడం లేదు." అని ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# విద్య ద్వారా జ్ఞానం,ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** విద్య ను పొందే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని,విద్య ద్వారా జ్ఞానం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు తోటకూర రామ సీత అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక భారతరత్న ఇందిరాగాంధీ మున్సిపల్ హై స్కూలులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవటంతో పాటు చదువు విలువను ఇతరులకు తెలియజేయాలని సూచించారు. ఒక వ్యక్తికి విద్యనందిస్తే ఒక జీవితాన్ని మార్చినట్లేనని తద్వారా సమాజ భవిష్యత్తును మార్చినట్లేనని అన్నారు. అక్షరాస్యత అంటే కేవలం చదవడం,రాయడం మాత్రమే కాదని, జీవితాన్ని అర్థం చేసుకొని మంచి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అని వివరించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ తోటకూర వెంకటనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి బాల బాలికకు విద్యనభ్యసించే హక్కు ఉందని,పిల్లలను చదువు దిశగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు జీవితములో అత్యున్నత స్థానాన్ని సాధించగలరని అన్నారు. కొంతకాలం చదువుకొని, మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి,



వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తించి, వారికి విద్యనందించేలా చర్యలు తీసుకోవాలని,అప్పుడే అక్షరాస్య శాతం మరింత పెరుగుతుందని అన్నారు. ఐక్యరాజ్యసమితిలో విద్యా విభాగమైన యునెస్కో బాలలకు చదువుకునే హక్కు ఉన్నదని, వారు చదువుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని 1966 లోనే స్పష్టం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు తోటకూర రామ సీత, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తోటకూర వెంకట్ నారాయణ, ప్రధానోపాధ్యాయులు జి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి : సిఐ రమేష్



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని చిలకలూరిపేట టౌన్ సీఐ రమేష్ సూచించారు. యువత పెడదారి పట్టకుండా ఇంటి నుంచే సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని కోరారు.స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా వినియోగాన్ని గమనించాలిపిల్లలు ఫోన్‌లో ఎవరితో మాట్లాడుతున్నారు, ఎలాంటి కంటెంట్ చూస్తున్నారు అనేది తల్లిదండ్రులు తెలుసుకోవాలి. స్క్రీన్ టైమ్‌పై పరిమితులు విధించాలి.స్నేహితుల ప్రభావంపై దృష్టి పెట్టాలిపిల్లల స్నేహితులు, వారి అలవాట్లను తల్లిదండ్రులు గమనించాలి. చెడు వ్యసనాలు, ర్యాష్ డ్రైవింగ్‌కు స్నేహితుల ప్రభావం కారణం కావొచ్చు.ప్రవర్తనలో మార్పులను నిర్లక్ష్యం చేయకండిఒంటరిగా ఉండటం, విపరీతమైన కోపం, నిద్రలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే పిల్లలను మందలించకుండా ప్రేమగా మాట్లాడి సమస్య తెలుసుకోవాలి.భయపెట్టకుండా భరోసా ఇవ్వాలితాము చేసిన తప్పులను కూడా తల్లిదండ్రులతో స్వేచ్ఛగా చెప్పుకునే వాతావరణం కల్పించాలి."ఏం జరిగినా మేమున్నాం" అనే ధైర్యం పిల్లలకు ఇవ్వాలి.అతిగారాబం వద్దుపిల్లలు అడిగిన ప్రతిదీ వెంటనే కొనివ్వడం కంటే, అవసరమైనప్పుడు"వద్దు అని చెప్పడం నేర్పాలి. ఇది భవిష్యత్తులో సమస్యలను ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని పెంచుతుంది.నేరం జరిగిన తర్వాత పోలీసులను ఆశ్రయించడం కంటే, పిల్లలు నేరాల వైపు వెళ్లకుండా ముందుగానే సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం ముఖ్యమని సీఐ రమేష్ తెలిపారు. పిల్లల ప్రవర్తనలో అనుమానాస్పద మార్పులు కనిపిస్తే వెంటనే స్పందించి, అవసరమైతే కౌన్సెలింగ్ తీసుకోవాలని సూచించారు.సమస్య ఏదైనా చిలకలూరిపేట పోలీసు శాఖ ప్రజలకు అండగా ఉంటుందని సీఐ రమేష్ భరోసా ఇచ్చారు.

# గంజాయి విక్రఇస్తున్న 9 మంది అరెస్టు

**తెనాలి సెప్టెంబర్ 8(ప్రభాతవార్త):** తెనాలి రూరల్ పరిధిలో అక్రమంగా గంజాయి విక్రయిస్తూ, సేవిస్తున్న భారీ ముఠాను తెనాలి రూరల్ పోలీసులు సమర్థవంతంగా పట్టుకున్నారు. ఈ దాడిలో మొత్తం 9 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 1 కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.తెనాలి డిప్యూటీ తహశీల్దార్ ఎంవీయేస్ ప్రసాద్,విఆర్ఓ లు



గుంపెన నాగరాజు, కొత్త జార్జి థామస్ ల సమక్షంలో ఈ దాడులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం నందివేలుగు జంక్షన్ వద్ద నందివేలుగు జంక్షన్ బ్రిడ్జి కింద గంజాయి అమ్మకం, సేవనం జరుగుతోందన్న పక్కా సమాచారంతో రూరల్ సీఐ షేక్.నాయబ్ రసూల్, ఎస్ఐ కే.ఆనంద్ బృందం దాడి చేసి అక్కడే గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న 7 గురిని అదుపులోకి తీసుకున్నారు.

వారిని విచారించగా గంజాయి గుంటూరు నుండి వస్తోందని తెలియడంతో,మంగళవారం ఉదయం 7.30 గంటలకు గుంటూరు చుట్టుగుంట వద్ద దాడి చేసి ప్రధాన హోల్ సేల్ సప్లయర్లు అయిన ఇద్దరినీ లను అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం అరెస్టయిన ముద్దాయిలు,ఏ 1 షేక్ అబ్దుల్ కరీమ్ (27), కొల్లిపర, ఏ 2 అమీరే ఆనంద్ కిషోర్ చోటు (25), కొల్లిపర,ఏ 3 షేక్ సాధిక్ (19), తెనాలి,ఏ 4 కోలా రత్న రాజు (25), తెనాలి,ఏ 5 దేవరకొండ మను శివ శంకర్ బబ్లూ (22), తెనాలి,ఏ 6 ఆరేటి నవీన్ (28), చుట్టుగుంట, గుంటూరు,ఏ 7 షేక్ షఫీ (40), శ్రీనివాసరావు పేట, గుంటూరు (ప్రధాన హోల్ సేల్ సప్లయర్),ఏ 8 బత్తెన అజయ్ కుమార్ (25), నందులపేట, తెనాలి,ఏ 9 రెడ్డి సాయి కుమార్ (32), నాజర్ పేట, తెనాలి.

ఈ ముఠాలో చాలా మందిపై గతంలో అనేక కేసులు ఉన్నాయి. ఏ2 ఆనంద్ కిషోర్ పై 26 కేసులు (25 బైక్ దొంగతనాలు + 1 ఎన్డీపిఎస్), ఏ 4 పై 17 దొంగతనం కేసులు, ఏ 7 షేక్ షఫీ పై 7 కేసులు (3ఎన్డీపిఎస్, 1 అర్మ్స్ , 1 మర్డర్ ) ఉన్నాయని, అతనిపై నగరంపాలెంలో రౌడీషీట్ కూడా ఉందని పోలీసులు తెలిపారు.

**ముద్దాయిలపై కేసు నమోదు చేశారు.**

సకాలంలో స్పందించి సాంకేతిక పరిజ్ఞానంతో ముఠాను పట్టుకున్న సీఐ నాయబ్ రసూల్, ఎస్ఐలు కే.ఆనంద్, ప్రసాద్ మరియు సిబ్బందిని తెనాలి డీఎస్పీ బీ.జనార్ధనరావు అభినందించారు.గంజాయి విక్రయాలపై సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అక్రమ మత్తు పదార్థాలపై కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

# ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గరికపాటి రాజారావు కి నివాళి



**తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్8(ప్రభాతవార్త):** ప్రతిభాశాలి,ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సభ్యులు,డాక్టర్ గరికపాటి వర్ధంతి సందర్భంగా, మంగళవారం పట్టణంలోని కొత్తపేట లోగల సిపిఐ పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తెనాలి వారి ఆధ్వర్యంలో అమర కళాకారుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ గరికిపాటి రాజారావు చిత్రపటానికి వక్తలు నివాళులర్పించారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం జరిగిన సభకు గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు . సభా ప్రారంభంలో కన్వీనర్లు బెల్లంకొండ వెంకట్, దేవరపల్లి నీలాంబరం స్వాగతం పలికారు. అధ్యక్షత వహించిన బొల్లి ముంత కృష్ణ మాట్లాడుతూ,కళాత్మక విలువలు వ్యక్తుల సొత్తు కాదని సమిష్టి వ్యవస్థలోని అపస్తులను నిజమైన కళ ని డాక్టర్ గరికిపాటి రాజారావు నిరూపించారు. డాక్టర్ రాజారావు జీవితం ఆంధ్ర నాటక రంగానికి ఔత్సాహిక నటీ,నటులకు ఆదర్శవంతమై నిలిచిందన్నారు.అధిక సంఖ్యాక ప్రజల్లో చైతన్యం కోసం నాటక కళారూపాలను విస్తృతంగా ప్రచారం చేశారు.నిరంతర కళాతపస్విగా రూపొందించారు. నాటక కళను నిత్య సంగీత గేయ రూపాలుగా తయారుచేయుటను మరిన్ని ప్రదర్శన యోగ్యంగా మలచటంలోనూ సుదీర్ఘమైన కృషి చేశారని చెప్పారు. ఆధునిక నాటక కళ రంగంలో నిష్ణాతులైన స్టానిస్లే,ఫ్లవస్కీ,ఐజన్ స్టీన్ పోలావుకిన్ తదితరుల గ్రంథాలను పరిశీలించి గురజాడ,కందుకూరి వంటి మహనీయులు ఒరవడితో సముచితమైన స్థానం పొందిన మహా మనిషి ప్రజా కళాకారులుగా చరిత్ర సృష్టించారు అని చెప్పారు కళ కళకోసం కాదు ప్రజల కోసం అనే నినాదంతో కళలకు పునర్జీవం కల్పించాలని అన్నారు.జానపద కళను వెలుగులోకి తెచ్చి మట్టి నుండి, మాణిక్యం రాబట్టిన ప్రతిభాశాలి డాక్టర్ రాజారావు అని అన్నారు. పరిజ్ఞాన ప్రాపంచికమే కళాకారుల కు ముఖ్యమంటూ పాత్రుల ఔచిత్యానికి స్త్రీ పాత్రకు స్త్రీలే నటించాలని ఆచరించి చెప్పారు.నటనా భావం వద్దని సమాజంలో నిర్వీర్య మవుతున్న ప్రజానీకాన్ని మేలుకొలుపెందుకు నాటక రంగాన్ని ఉద్ధరించాలని కంకణం కట్టుకుని చెప్పారు. కనపర్తి బెనహర మాట్లాడుతూ, వేలాది మంది యువకులు ఆయన స్ఫూర్తితో ప్రజానాట్యమండలి సభ్యులైనారని, ప్రదర్శన ద్వారా రాష్ట్రతరంగా అనేకమంది వారి ప్రదర్శనలు ప్రశంసించారని చెప్పారు. బొంబాయి, పూణే, అహ్మదాబాద్లలో ఈ ప్రదర్శనలు తిలకించిన మహానటులు పృథ్వీరాజ్ అబ్బాస్ లాంటి ప్రముఖులు ఉత్తేజితులు అయ్యారని చెప్పారు. పృథ్వీరాజ్ ఉత్తమ కవింద్రులు అబ్బాస్ అరవింద నాథ్ ఛటోపాధ్యాయ కైఫీ ఆజ్మీ, ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ లో భాగస్వాములు అయ్యారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అంతట దాని శాఖలు విస్తరించాలని బుర్రకథలు,గొల్ల సుద్దులు, జంగం, గిరిజన పిచ్చిగుంటల, చెంచు, హరికథ,బుర్రకథ కళారూపాలను వెలుగులోకి తెచ్చిన ఘనత డాక్టర్ రాజా రావుది అన్నారు. సమ సమాజ నిర్మాణమే ఆయన ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ.రఘునాథరావు, తుమ్మ పాపారావు, చెరుకుమల్లి సింగారావు, బసవయ్య, ఈపూరు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేతి వ్రాతలో నైపుణ్యం పై శిక్షణ

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా చిలకలూరిపేట అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ పండరిపురం ఆధ్వర్యంలో పోతవరంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు విద్యార్థులకు కాలిగ్రఫీ నందు శిక్షణ ఇవ్వడం జరిగిందని రోటరీ క్లబ్ ఆ పండరిపురం అధ్యక్షులు లంక ఆదినారాయణ రెడ్డి కార్యదర్శి పోపురి



వెంకటరమణ తెలియజేశారు అధ్యక్షులు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని చేతి ఉండటం చాలా ముఖ్యమని దీనివలన వారికి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం కల్లి శ్రీనివాసరెడ్డి , శారద టీచర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతి వ్రాతలో నైపుణ్యం శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది పోయిన నెలలో ఒక బ్యాచ్ కంప్లీట్ చేయడం జరిగింది. ఇది సెకండ్ బ్యాచ్. దీని యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు ఇంగ్లీషు తెలుగులో మంచి చేతివ్రాత నేర్చుకోవడం ఈ కాలిగ్రఫీ యొక్క ప్రత్యేకత. విద్యార్థులకు కాలిగ్రాఫ్ నేర్చుకోవటం వలన మంచి వ్రాతలో మంచి నైపుణ్యం సాధిస్తారని శిక్షకులు శారదా టీచర్ కలి శ్రీనివాసరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు మరియు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా ప్రతిఒక్కరు ప్రయత్నించాలి

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్వీఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక స్థానిక



అధ్యక్షులు ధూళిపాళ వెంకట్రావు మాట్లాడుతూ అక్షరాస్యత అధికంగా ఉన్న దేశాలు, రాష్ట్రాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాయన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా ప్రతివక్కరు ప్రయత్నించాలన్నారు. చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ అక్షరాస్యత అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక ప్రణాళికలు వేసి ఇతోధికంగా ఖర్చు చేస్తుందన్నారు. వయోజన విద్య ద్వారా పెద్దలను కూడా విద్యావంతులు చేయటానికి కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా పాఠశాల గ్రంథాలయానికి 65 వివిధ రకాల బాలసాహిత్య పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సాహితీ విమర్శకులు పీవీ సుబ్బారావు, విద్యాసంఘం కార్యదర్శి మైలవరపు శివానంద కుమార్, పాఠశాల హెచ్ యం షేక్ గౌస్, జె వి వి ప్రతినిధులు వెంకటేశ్వర్లు, దార్ల బుజ్జిబాబు , గార్డ్స్ కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, తదితరులున్నారు.

# ఏపీటీఎఫ్ పెదకాకాని మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవం





**గుంటూరు విద్య సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** ఎపిటిఫ్ పెదకాకాని మండల ముఖ్యనాయకుల సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనిగండ్ల నందు జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవాధ్యక్షులు ఎమ్. వి. ప్రసాద్, జిల్లా అధ్యక్షులు మేకల సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నరసింహారావు, రాష్ట్ర కౌన్సిలర్ ఈద అప్పలరాజు మెదలగువారు పాల్గొన్నారు.ఈ సంధర్బంగా పెదకాకాని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలుగా కూరగంటి అశోక్, బక్కా శైలజ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు మేకల సుబ్బారావు తెలియజేసారు.

## ఈవూరివారిపాలెం,పసుమర్రు గ్రామాలలో
# పొలం పిలుస్తోంది

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** చిలకలూరిపేట మండలంలోని ఈవూరివారిపాలెం మరియు మరియు పసుమర్రు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల వ్యవసాయ అధికారి సి. హెచ్ సరిత,డి ఏ ఏ టి టి సి కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్త అయిన డా. ఎమ్.నగేష్ గారు పొల్గొని రైతులకు నూతన వంగడాల సాగుపై పలు సూచనలు చేశారు. ప్రధాన శాస్త్రవేత్త నగేష్ గారు



మాట్లాడుతూ గ్రామంలో రైతులు ఎక్కువ శనగ పంట వేస్తారు కావున తరువాతి సీజనకు గాను రైతులు నూతనముగా అభివృద్ధి చేసినటువంటి రకాలైన వితీనిబి 776 ,1267 రకాలు ఎండు తెగులును బాగా తట్టుకుంటున్నాయి అలాగే యంత్ర కోతకు అనువైనవి అని మరియు ఇవి రైతులు తరువాతి 45 సంవత్సరాల వరకు సొంతంగా పంట నుండి విత్తనాలుగా వాడుకోవచ్చునని మరియు వేరు కుళ్ళు ను తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా నివారించుకోవాలి అంటే ట్రైకోడెర్మ విరిడీ లాంటి జీవన ఎరువుల వల్ల మాత్రమే సాధ్యమని తెలిపారు అని తెలిపారు. అలాగే కందిపంట నందు ఎల్ ఆర్ జీ 52, 454 రకం ఎండు తెగుళ్లను తట్టుకునేలా ఉన్నదని తెలిపారు.అనంతరం వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ ప్రస్తుతం తిశితిలీళీ 2.0 ద్వారా యూరియా, డి ఏ పి ఎరువుల ఆన్లైన్ నమోదు గురించి అవగాహన కల్పించారు మరియు ప్రత్తి మిరప లేదా ఇతరత్రా పంటలు సాగు చేసిన రైతులందరూ సెప్టెంబర్ 15 తేదీ లోగా స్థానిక రైతుసేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు ప్రతాప్,ప్రసన్న ఈవూరివారిపాలెమరియు పసుమర్రు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 172తో బీసీ నిరుద్యోగులకు చారిత్రాత్మక న్యాయం

- కేసన శంకరరావు

**మంగళగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 2025 కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలతో ఈ నెల 2వ తేదీన విడుదల చేసిన జీవోఎంఎస్ నెం:172, బీసీ నిరుద్యోగులకు సంపూర్ణ న్యాయం చేకూర్చి, చరిత్రలో వారి పాలిట గొప్ప వరంగా నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు హర్షం వ్యక్తం చేశారు.



స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో ఖిఖిబీసీ నిరుద్యోగ యువత జీవో ఎంఎస్ నెం:172ఖిఖి అనే అంశంపై జరిగిన మీడియా సమావేశంలో ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. బీసీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ పైన, నిరుద్యోగ బిసి యువత సమస్యల పైన అనేక విజ్ఞాపన పత్రాలను సమర్పించిన మేరకు ఈ రకమైన సంస్కరణలు తీసుకొచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదములన్నారు . బీసీల ఉద్యోగ హక్కుల పరిరక్షణకు ఇటువంటి స్పష్టమైన మార్గదర్శకాలను ఈ జీవో ద్వారా అందించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లకు శంకరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శివరాం బాబాజీ, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు జొన్నాదుల వెంకటకృష్ణ, రాష్ట్ర నాయకులు వుద్దంటి నరేంద్ర,పి సైదులు, కొనకళ్ళ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గృహ హింసపై కెఎల్ యులో అవగాహనా సదస్సు

**తాడేపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** హింసను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ న్యాయవాది చంద్రగిరి రాధా కుమారి సూచించారు. కెఎల్‌యూనివర్సిటీలో విద్యార్థుల కు గృహ హింస చట్టం పై అవగాహనా సదస్సును నిర్వహించారు.



మహిళలపై కుటుంబ సభ్యులు, బంధువులు లేదా ఇతరుల ద్వారా జరిగే శారీరక, మానసిక, ఆర్థిక, లైంగిక వేధింపులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది చంద్రగిరి రాధా కుమారి ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ హింస అనేది కేవలం శారీరక దాడులకు మాత్రమే పరిమితం కాదని, మాటలతో అవమానించడం, బెదిరించడం, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేయడం, వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం వంటి చర్యలు కూడా గృహ హింస పరిధిలోకి వస్తాయని వివరించారు. ఇలాంటి ఘటనలను ఎదుర్కొంటున్న బాధితులు మౌనంగా ఉండకుండా, నమ్మకమైన కుటుంబ సభ్యులు, స్నేహితులు, కౌన్సిలర్లు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. మహిళలకు చట్టపరంగా కల్పించిన హక్కులు, రక్షణ చర్యలు, ఫిర్యాదు చేసే విధానం, అవసరమైన సమయంలో అందుబాటులో ఉండే సహాయ వ్యవస్థల గురించి వివరించారు. విద్యార్థులు తమ చుట్టుపక్కల గృహ హింసకు సంబంధించిన ఘటనలను గుర్తించి, బాధితులకు అండగా నిలవాలని సూచించారు. సదస్సులో భాగంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి, గృహ హింసకు సంబంధించిన అపోహలను నివృత్తి చేశారు. పరస్పర గౌరవం, సమానత్వం, సంభాషణతో కూడిన కుటుంబ వాతావరణాన్ని ప్రోత్సహించడం ద్వారా హింసను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.ఐ.పవన్ కుమార్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, ఉమెన్ డెవలప్ మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె. రూత్ రమ్య, డాక్టర్ ఎన్. శ్రీలక్ష్మి, ఎం. ఎస్. హిమబిందు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చలమయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు ఘన సత్కారం

**గుంటూరు విద్య సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** గుంటూరు స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాలలో డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు విచ్చేసి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాఘవరావు మాట్లాడుతూ అనాది కాలము నుండి గురువు సమాజంలో పూజింప బడుతున్నాడని, అటువంటి గురువుకు అందరూ రుణపడి ఉండాలని, తల్లి దండ్రుల తర్వాత జీవితంలో గురువుకు ప్రత్యేకస్థానం ఉన్నదని తెలిపారు. ప్రిన్సిపల్



మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ గురువుకు సమాజంలో ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని, అటువంటి గురువుపై ఈ మధ్యకాలంలో తరచూ దాడులు జరగటం విచారింపదగిన విషయమని అన్నారు. దైవం కన్నా విలువైన వ్యక్తిగా గురువును సమాజం గుర్తించిందని, కాబట్టి ప్రతి ఒక్కరూ గురువును గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులను పూలమాలాంకృతులను చేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు, హై స్కూల్ హెచ్. ఎం. రమాదేవి, ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెచ్. ఎం. పద్మజ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సుభద్ర, కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు ఏ. శ్రీధర్ మరియు వై.చంద్రశేఖర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చివరి శ్రావణమాస మంగళగౌరీ వ్రతాలు

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త : స్థానిక సిద్దార్థనగర్ 2వ లైన్‌లోని శ్రీకనకమహాలక్ష్మి దేవాలయంలో వ్యవస్థాపకులు ఘంటసాల విజయస్వామి ఆధ్వర్యంలో సువాసినులచే భక్తిశ్రద్ధలతో చివరి శ్రావణమాస మంగళగౌరీ వ్రతాలు,లలిత విష్ణు సహస్రనామము పారాయణాలు జరిగాయి.హారతి,మంత్రపుష్పం అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.మూలవిరాట్ ను మంగళగౌరీగా అలంకరించారు.

# డీవీఆర్ దయా రైస్‌ను ఆహారంలో భాగంగా చేర్చుకోవాలి

## టీడీపీ గన్నవరం నియోజకవర్గ పరిశీలకురాలు ఆకుల జయ సత్య

**మంగళగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మంగళగిరి సమతా హాస్పిటల్ రోడ్ లో సోమవారం డీవీఆర్ దయా రైస్ బ్రాంచ్ ను టీడీపీ మహిళా కార్యదర్శి, గన్నవరం పరిశీలకురాలు ఆకుల జయసత్య, సంస్థ ప్రతినిది శివకుమార్ దంపతుల చేతుల మీదుగా నూతనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిత్య ఆహారంలో భాగంగా తీసుకునే బియ్యం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, అందువల్ల నాణ్యమైన బియ్యాన్ని ఎంపిక చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. డీవీఆర్ దయా రైస్‌లో అధిక ఫైబర్ ఉండటంతో పాటు సులభంగా జీర్ణమయ్యే గుణాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. తక్కువ షుగర్ లెవెల్ నియంత్రణకు తోడ్పడే ఆహారాన్ని తీసుకోవడం మధుమేహం ఉన్న వారికి ఎంతో అవసరమని తెలిపారు. డీవీఆర్ దయా



రైస్‌ను సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కొనసాగించవచని సంస్థ ప్రతినిధులు డి శివశంకర్ అన్నారు. అధిక ఫైబర్ ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు మేలు చేయడంతో పాటు శరీరానికి అవసరమైన పోషక విలువలను అందించడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. మధుమేహం, కిడ్నీ, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు ఆహార ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆకుల జయసత్య సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆకుల జయసత్య పేర్కొన్నారు. ప్రస్తుత కాలమానంలో ప్రతి ఒక్కరు మధుమేహం వ్యాదితో బాదపడుతున్నారని వాటిలో మన దైనందిక జీవితంలో కొన్ని మార్పులు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్యకరంగా ఉంటుందని దీనికి ప్రభుత్వ సహకారం కూడా కొంత అందిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ దయా రైస్ వలన ఇకపై మధుమేహం రోగులకు కూడా కొంత ఉపసమనంతో పాటు ఊరట ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవీఆర్ దయా రైస్ మంగళగిరి బ్రాంచ్ చైర్మన్ నిరూప రెడ్డి, యాపిల్ డయాగ్నస్టిక్ విజయవాడ అధినేత డాక్టర్ రామచంద్ర, డివీఆర్ దయా రైస్ కృష్ణాజిల్లా ఎన్టీఆర్ జిల్లా సూపర్ స్టాకిస్ట్ పుప్పాల అప్పారావు, హైదరాబాద్ సూపర్ స్టాకిస్ట్ రాజుపేట శ్రీధర్, బ్యాంకు కన్సల్టెన్సీ హెచ్ ఆర్ రాజేష్, మేనేజర్ దేశ బోయిన గోపాలకృష్ణ, టీడీపీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# చీకటి గోపి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

## దళిత బహుజన పార్టీ డిమాండ్

**గుంటూరు విద్య సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** దళిత యువకుడు చీకటి గోపి ని తాడికొండ పోలీస్లు కొట్టడం వల్లే మరణించాడనే ఆరోపణలు నేపథ్యంలో నేరారూపణ ఎదుర్కొంటున్న పోలీసులను అరెస్ట్ చేయాలనీ ,బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనిదళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్లమూరి. కృష్ణ స్వరూప్ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. దళిత బహుజన పార్టీ జాతీయ నాయకులు బృందం పొన్నుగల్లు గ్గ్రామ లోని బాధిత కుటుంబం సభ్యులను కలిసి సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. వారిని పరామర్శించి ఓదార్చారు. ఘటన మీద ఆరా తీశారు. బంగారు ఉంగరం దొంగతనం కేసులో ఆగష్టు 23 వ తేదిన తీసికెళ్లి గోపి ని స్టేషన్లో ఉంచి, మిగతా వారిని వదిలేసారని ,గోపి ని చిత్ర హింసలు చేసి తీవ్రంగా కొట్టడం వలన పైకి కనిపించని గాయాల తోనే గోపి చనిపోయారని పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. పోలీస్ అధికారుల పైన ఎస్సి. ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలనీ జిల్లా ఎస్పీ ని డిమాండ్ చేసారు. చట్టం ప్రకారం బాధితులకు రావలిసిన ఎక్స్గ్రెస్సియా ప్రభుత్వం చెల్లించాలని కోరారు.గోపి మృత దేహనికి పోస్ట్ మార్టం రిపోర్ట్ ను తారు మారు చేయడానికి అధికారులు కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు చేసారు. బాధితుల తరుపున న్యాయ పోరాటం చేస్తామని కృష్ణ స్వరూప్ ప్రకటించారు.ఈ కార్యక్రమం లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫడరేషన్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షురాలు నీలగిరి సరళ, పార్టీ రాష్ట్ర నాయకులు దిడ్ల విద్యాసాగర్ జిల్లా యూత్ అధ్యక్షులు ఖాదరవలీ తదితరులు పాల్గొన్నారు .